గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV



హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 194, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, బుధవారం - 21 - ఆగష్టు - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




### వైద్యులు వీలైనంత త్వరగా విధుల్లోకి చేరండి.. సుప్రీంకోర్టు విజ్ఞప్తి

2లో



హైదరాబాద్‌లో
### భారీ వర్షం...
హుస్సేన్ సాగర్‌లోకి భారీగా వరదనీరు

2జూబ్లీహిల్స్, బేగంపేట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం



### మంకీపాక్స్‌పై కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం.. సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు

2

నా మాటలు గుర్తుపెట్టుకో
## చీఫ్ మినిస్టర్..
రేవంత్ రెడ్డికి కేటీఆర్ వార్నింగ్



హైదరాబాద్: తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు.




2లో

### ఒళ్లంతా 14 లోతైన గాయాలు, మర్మాంగాన్ని ఛిద్రం చేసి హత్య
- ఒళ్లు జలదరించేలా కోల్‌కత్తా డాక్టర్ అటాప్సీ రిపోర్ట్

## బీజేపీ,కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలలో
# ప్రాంతీయ పార్టీల మీద కన్ను

- రెండు జాతీయ పార్టీలు : రెండు ప్రాంతీయ పార్టీలను మింగేస్తాయా ...?
- దేశంలో పొలిటికల్ పోలరైజేషన్ సాగుతోంది
- తమిళనాడులో ద్రవిడ మున్నేత్ర కజగం పేరుతో ఇప్పటికి ఎనిమిది దశాబ్దాల క్రితం ప్రాంతీయ రాజకీయం మొదలైంది




హైదరాబాద్: దేశంలో పొలిటికల్ పోలరైజేషన్ సాగుతోంది. అది సౌత్ నుంచే ఆరంభం అవుతోంది. ముఖ్యంగా సౌత్ ఒకనాడు ప్రాంతీయ పార్టీలకు పుట్టినిల్లు. తమిళనాడులో ద్రవిడ మున్నేత్ర కజగం పేరుతో ఇప్పటికి ఎనిమిది దశాబ్దాల క్రితం ప్రాంతీయ రాజకీయం మొదలైంది. ఆతరువాత మరాఠాలో శివసేన ప్రాంతీయ పార్టీగా అవతరించి ఆరు దశాబ్దాలు అయింది. అలా ఉత్తర దక్షిణాదిలో ప్రాంతీయ పార్టీల హవా పెద్ద ఎత్తున సాగింది. ఇపుడు చూస్తే సీన్ రివర్స్ లో సాగుతోంది. ప్రాంతీయ పార్టీలను తగ్గించడం, వీలైతే తమతో కలిపేసుకోవడం ద్వారా పూర్తి రాజకీయ ఆధిపత్యం చెలాయించాలని జాతీయ పార్టీలు చూస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ కి బీజేపీ ఏమీ తీసిపోవడం లేదు. పైగా నాలుగాకులు ఎక్కువ చదివింది కూడా. దాంతో బీజేపీ కాంగ్రెస్ ఇపుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల మీద కన్నేశాయని అంటున్నారు. గత ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు అయింది. ఈ ఏడాదిలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటూ సంపాదించలేకపోయింది. దాంతో బీఆర్ఎస్ విలీనం అంటూ గత కొన్ని నెలలుగా వార్తలు వస్తున్నాయి. మిగతా..2లో

### లేటరల్ ఎంట్రీ నియామకాలతో రిజర్వేషన్లను హరిస్తున్నారు : రాహుల్‌గాంధీ




న్యూఢిల్లీ : లేటరల్ ఎంట్రీ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు 45 మంది కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులను నియమించేందుకు ఇటీవలే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా ప్రైవేటు రంగ నిపుణులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో సేవలు అందిస్తున్న వారిని ఆయా పోస్టులకు ఎంపిక చేయనున్నారు. ఈ నియామక విధానంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు దేశ అత్యున్నత పదవుల్లో అవకాశం దక్కకుండా చేసేందుకు లేటరల్ ఎంట్రీ నియామక పద్ధతిని ఎన్డీయే సర్కారు వినియోగిస్తోందని ఆయన ఆరోపించారు. మిగతా..2లో

## శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో
# పారిశ్రామిక జోన్లు

### చంద్రబాబు శ్రీసిటీ సందర్శన!

శ్రీసిటీ :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం నాడు సూళ్ళూరుపేట దగ్గర వున్న శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతాన్ని సందర్శించారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు."అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు చొరవతో 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. ఐటీ పరిశ్రమ భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలుపుతుందని ఆనాడే చెప్పాను. గతంలో ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్ విధానంలో హైటెక్ సిటీ చేపట్టాను. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు.




శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్లు వచ్చాయి. 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉంది. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం" అని చంద్రబాబు అన్నారు. "చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా వున్న శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచన అని చంద్రబాబు చెప్పారు."శ్రీసిటీకి ఐ.జి.బి.సి. మిగతా..2లో

### ఉత్తరాంధ్రపై జగన్ రాజకీయం నడవదనీ పరిశీలకులు

పదవిలోకి బొత్స.. జగన్ చేతికి బొచ్చె!




విశాఖపట్నం :బొత్స సత్యనారాయణ విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ కావడం ఇక లాంఛనమే. తెలుగుదేశం పోటీ నుంచి తప్పుకోవడంతో బొత్సకు లైన్ క్లియర్ అయ్యింది. అంత వరకూ ఓకే కానీ.. బొత్స ఎమ్మెల్సీ కావడం వైసీపీకి మాత్రం తీరని నష్టమే అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ ప్రచారం చేస్తున్నది వైసీపీ ఉత్తరాంధ్ర నేతలూ, శ్రేణులే కావడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇంతకీ బొత్సకు జగన్ విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం, ఇంతకాలం అంటే జగన్ అధికారంలో ఉన్నంత కాలం విశాఖలో చక్రం తిప్పిన నేతలకు ఇసుమంతైనా ఇష్టం లేదు. అయితే తెలుగుదేశం మిగతా..2లో

## కూటమి ప్రభుత్వం
# క్లారిటీ ఇవ్వాలి




### పథకాల ఎఫెక్ట్.. కూటమిపై ప్రజలు అసంతృప్తా..?

అమరావతి: ప్రజల గవర్నమెంట్ అంటే.. ప్రజల భాగస్వామ్యం. కోట్లాదిమంది ప్రజలకు సంబంధించి నటువంటి అంశము.. వాళ్లతో ముడిపడి ఉన్నటువంటి అంశమే. వాళ్లకి కీలకమైనటువంటి అంశం. ప్రజలను కన్విన్ చేయాలి కన్ఫ్యూజ్ చేయకూడదు. ఇందులో వినొచ్చు వినకపోవచ్చు ప్రజలు.. కానీ ఇప్పటికిప్పుడు ప్రభుత్వాన్ని అయితే కూల్చలేరు.. ఉదాహరణకు కూటమి ప్రభుత్వం 50 ఏళ్లకే పెన్షన్ బీసీ,ఎస్సీ,ఎస్టీ , మైనారిటీ ఎప్పటినుంచి మిగతా..2లో



2లో

### రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి మండిపాటు!

- అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని విమర్శ
- అనవసర ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరిక
- డిసెంబర్ 9 లోపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ

## పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై
# సీఎం చంద్రబాబు సమీక్ష...



- హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- సచివాలయంలో సమీక్ష సమావేశం
- పంచాయతీలకు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వ్యయం పెంపు
- గ్రామీణ పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్
- ఈ నెల 23న గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు సీఎంకు వివరించిన పవన్

అమరావతి: సీఎం చంద్రబాబు నేడు పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామ పంచాయతీలకు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వ్యయం పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. వేడుకల వ్యయాన్ని రూ.10 వేల నుంచి 25 వేలకు పెంచినట్టు సమీక్షలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యేక మొబైల్ యాప్ తీసుకువచ్చారు. మొబైల్ యాప్ రూపొందించి, గ్రామీణ పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షిస్తున్నట్టు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు మిగతా..2లో

# బీజేపీ,కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల మీద కన్ను

మొదటి పేజి తరువాయి

మేము విలీనం కాము మొర్రో అని ఆ పార్టీ నేతలు మొత్తుకుంటున్నా ఈ వార్తలు ఆగడం లేదు. కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం అని బీజేపీ వారు అంటూంటే లేదు బీజేపీలోనే బీఆర్ఎస్ విలీనం అని కాంగ్రెస్ పెద్దలు గట్టిగా బల్లగుద్ది మరీ చెబుతున్నారు. ఇంతకీ బీఆర్ఎస్ విలీనం ఏ పార్టీతో అన్న డౌట్లు అయితే తెలంగాణా జనాలలో వస్తున్నాయి. మొత్తానికి బీఆర్ఎస్ ని విలీనం పేరుతో రాజకీయంగా ఇబ్బంది పెట్టేస్తున్నారు. ఇపుడు ఏపీలో కూడా వైసీపీకి ఇదే రకమైన పరిస్థితి ఉంది అని అంటున్నారు. బీజేపీలో వైసీపీ విలీనాన్ని మేము వ్యతిరేకిస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కీలక ప్రకటన చేశారు. బీజేపీలో వైసీపీ విలీనం అన్నది ఎవరికీ ఊహకు కూడా అందని విషయం. కానీ బీజేపీ ఎమ్మెల్యే చెప్పారు కాబట్టి దీని మీద అంతా చర్చిస్తున్నారు. మరో వైపు చూస్తే కాంగ్రెస్ లో వైసీపీ విలీనం అవుతుంది అన్న పుకారులు ఉన్నాయి. ఈ విషయంలో తెర వెనక చర్చలు జరుగుతున్నాయని కూడా అంటున్నారు. ఇవన్నీ ప్రచారంలో ఉన్న మాటలే. అయితే వీటిలో నిజం ఎంత అన్నది తెలియకపోయినా ఈ ప్రచారంతో వైసీపీతో పాటు ఏపీ ప్రజలలో వివిధ రాజకీయ పార్టీలలో చర్చ సాగుతోంది. నిజానికి ఓటములు గెలుపులు అన్నవి రాజకీయ పార్టీలకు సాధారణం. ఒక ఎన్నికల్లో ఓటమి చెందితే మరో ఎన్నికల్లో గెలిచి తీరుతారు. ఆ విశ్వాసం కూడా అధినేతలకు ఉంటుంది. అయితే 2014 నుంచి 2019 దాకా విపక్షంలోనే వైసీపీ ఉంది. మరి అలాంటి పార్టీకి అపుడు లేని రాని విలీన ప్రచారం ఇపుడు రావడం అంటే చిత్రమే అని అంటున్నారు. అలాగే కేసీఆర్ అంటేనే పోరాట యోధుడు. తెలంగాణా రాష్ట్రం అన్న కలను ఆయన సాకారం చేశారు. పదేళ్ల పాటు అధికారం చలాయించారు. అపర చాణక్యుడు అని పేరు. కొట్టేసిన సుప్రీం



అలాంటి కేసీఆర్ పార్టీకి పాతికేళ్ల పాటు నడిపి ఇపుడు విలీనం వైపు వెళ్తారా అన్నది కూడా అందరికీ కలిగే డౌట్. ఇక జగన్ అయినా కేసీఆర్ అయినా ఏటికి ఎదురీదే రకాలు. పట్టుదలకు మారు పేరుగా చెబుతారు. ఏమైనా కానీ తమ నిర్ణయాలను మార్చుకోకుండా ముందుకు సాగే తెగింపు ఉన్న నేతలు. బీఆర్ఎస్ లో కేటీఆర్ హరీష్ రావు కీలక నేతలుగా కేసీఆర్ కి బాసటగా ఉన్నారు. వైసీపీలో జగన్ ఇంకా యువ నాయకుడిగానే ఉన్నారు. మరింత కాలం పాటు రాజకీయం చేసే నేర్పూ ఓర్పూ ఆయనకు ఉన్నాయి. అయినా ఈ విలీనాల ప్రచారం దేనికి అంటే జాతీయ పార్టీలు బలోపేతం కావడం కోసం ప్రాంతీయ పార్టీలను మింగేయాలని చూస్తున్నాయా అన్న ప్రచారం కూడా ఉంది. చూడాలి మరి ఈ ప్రచారాలే నిజం అవుతాయా లేక ఈ పార్టీల ఆలోచనలు ఏ కొత్త రూపు తీసుకుంటాయన్నది.

## ఉత్తరాంధ్రపై జగన్ రాజకీయం నడవదనీ పరిశీలకులు

మొదటి పేజి తరువాయి

అయితే తెలుగుదేశం కూడా పోటీ చేస్తుంది. అధికారంలో ఉండటం వల్లనో, ప్రజా వ్యతిరేకత కారణంగా పెద్ద సంఖ్యలో స్థానిక సంస్థలలో వైసీపీ ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారు గోడ దూకేసీ కూటమికి మద్దతు పలుకుతారన్న భావనతో వారు బొత్స ఓటమి తథ్యమని భావించారు. ఆ కారణంగానే ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ ఇన్ చార్జ్ వైవీ సుబ్బారెడ్డి వంటి వారు బొత్స నామినేషన్ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విశాఖ నుంచి కంటే బొత్స సొంత జిల్లా విజయనగరం నుంచే ఎక్కువ మంది హాజరయ్యారు. దీనిని బట్టే విశాఖలో బొత్స ఎంట్రీని ఆ జిల్లా వాసులు ఎంతగా వ్యతిరేకిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.అయితే ఇప్పడనే కాదు.. ఎన్నికలకు ముందు కూడా జగన్ బొత్సను నమ్మారు కానీ విశాఖ వైసీపీ నేతలను పెద్దగా నమ్మలేదు. అందుకే విశాఖ ఎంపీ స్థానానికి బొత్ సతీమణినే నిలబెట్టారు. ఆమె ఘోరంగా ఓడిపోయారనుకోండి అది వేరే విషయం. కానీ బొత్స సతీమణిని విశాఖ ఎంపీగా నిలబెట్టడం ద్వారా జగన్ బొత్స సత్యనారాయణ తన అధికార, వ్యాపార సామ్రాజ్యాన్ని విశాఖకు, అలాగే శ్రీకాకుళం జిల్లాకు విస్తరించుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారనే చెప్పొచ్చు. ఎందుకంటే ఎన్నికలలో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా బొత్స రాజకీయంగా, వ్యాపారాల పరంగా విజయనగరం జిల్లాలో పాతుకు పోయారు. ఇసుక, క్వారీలు, మద్యం, రియల్ ఇలా ఏ రంగం తీసుకున్నా బొత్స కుటుంబానిదే మొత్తం ఆధిపత్యం. ఇక రాజకీయంగా ఆయన జిల్లాలో బొత్స ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వైఎస్ హయాం నుంచీ కూడా బొత్స హవా విజయనగరం జిల్లాలో నడుస్తూనే ఉంది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన తొలి ఎన్నికలలోనూ, ఆ తరువాత ఇటీవల జరిగిన ఎన్నికలలో మాత్రమే బొత్స, ఆయన కుటుంబ సభ్యులు పరాజయం పాలయ్యారు.విజయనగరం జిల్లాలో అంతగా పాతుకు పోయిన బొత్స విశాఖలోనూ పై కూడా ఆధిపత్యం చెలాయించే అవకాశాన్ని జగన్ ఇచ్చారు. అందుకే లోక్‌సభ ఎన్నికలలో ఆయన సతీమణిని విశాఖ రప్పించి పోటీ చేయించారు. కానీ గాలివాటం మారడంతో ఆమె ఓడిపోయారు. సరే విశాఖ జిల్లాలో వైసీపీకి ఇటీవలి ఎన్నికలలో జీరో రిజల్టే వచ్చింది. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సహా వైసీపీ నుంచి పోటీ చేసిన వారంతా పరాజయం పాలయ్యారు. అయినా వారికి ఉన్న రాజకీయ నేపథ్యం కారణంగా విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ కోసం పోటీ పడ్డారు. జగన్ బోత్సను ప్రమోట్ చేయడాన్ని వ్యతిరేకించారు. పోటీ అంటూ జరిగితే సహాయ నిరాకరణకు కూడా రెడీ అయ్యారు. అయితే అనూహ్యంగా తెలుగుదేశం కూటమి పోటీ నుంచి తప్పుకోవడంతో బొత్స ఎన్నిక ఏకగ్రీవం అయిపోయింది.బొత్సకు విజయం ఎలా దక్కిందన్నది పక్కన పెడితే ఇప్పుడు శ్రీకాకుళం, విజయగనరం, విశాఖ జిల్లాలపై బొత్స ప్రభావం, పెత్తనం కచ్చితంగా ఉంటుంది. అంటే ఉత్తరాంధ్ర వైసీపీకి ఇప్పుడు ముఖచిత్రంగా బొత్స మారిపోయారు. బొత్సకు ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి ఉత్తరాంధ్రలో వైసీపీ బలోపేతం అన్న బాధ్యతను జగన్ బొత్సకు అప్పగించారు. అయితే రాష్ట్ర రాజకీయాలలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను బట్టి చూస్తే జగన్ తన పార్టీని అంత కాలం ఎలాంటి పొత్తులూ లేకుండా నడిపే అవకాశం ఇసుమంతైనా లేదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే జగన్ కాంగ్రెస్ కు దగ్గరకావడానికి డిస్పరేట్ గా ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రయత్నాలు ఫలిస్తే బొత్సకు కాంగ్రెస్ నాయకులతో ఉన్న పరిచయాల ద్వారా జగన్ ను అధిగమించి సొంతంగా నిర్ణయాలు తీసుకోవడానికే ఎక్కువ అవకాశలు ఉన్నాయని రాజకీయవర్గాలలో జోరుగా చర్చ జరుగుతోంది.వైసీపీ కాంగ్రెస్ లో విలీనమైనా, ఆ పార్టీతో పొత్తు పెట్టుకుని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నాలు చేసినా బొత్స రాజకీయ నిర్ణయం తీసుకునే అవకాశాలే మెండుగా ఉన్నాయని అంటున్నారు. తన విధేయత జగన్ పట్ల కాదనీ, వైఎస్ పట్ల అనీ ప్రకటించి బొత్స షర్మిల పంచన చేరినా ఆశ్చర్య పోవలసిన అవసరం లేదంటున్నారు. ఒక విధంగా విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో జగన్ బొత్సకు పార్టీ టికెట్ ఇవ్వడం ద్వారా ఉత్తరాంధ్రలో పార్టీ మొత్తాన్ని పువ్వుల్లో పెట్టి బొత్సకు అప్పగించారనీ, ఇక ఉత్తరాంధ్రపై జగన్ రాజకీయం నడవదనీ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో
## పారిశ్రామిక జోన్లు

మొదటి పేజి తరువాయి

'శ్రీసిటీకి ఐ.జి.బి.సి. గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లనివాతారవణం కల్పనకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది. కొత్త రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. పరిశ్రమలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరుతున్నా. 2029 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. విజన్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. 2047 నాటికి ఒకటి లేదా రెండు స్థానాల్లో భారత్ నిలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

## లేటరల్ ఎంట్రీ నియామకాలతో రిజర్వేషన్లను హరిస్తున్నారు : రాహుల్‌గాంధీ

మొదటి పేజి తరువాయి

ఒకవేళ అందుబాటులో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారులనే ఆయా పోస్టులలో నియమిస్తే.. ఎంతోమంది అణగారిన వర్గాల ఆఫీసర్లకు గొప్ప అవకాశాలు లభిస్తాయని రాహుల్ గాంధీ చెప్పారు. దేశంలోని ఉన్నతోద్యోగాలను దొడ్డిదారిన ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్నవారికి అప్పగించేందుకు లేటరల్ ఎంట్రీ రిక్రూట్‌మెంట్ పద్ధతిని మోడీ సర్కారు తెరపైకి తెచ్చిందని ఆయన మండిపడ్డారు. రామరాజ్యం పేరుతో రాజ్యాంగ విధ్వంసానికి బీజేపీ తెగబడిందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు అవకాశాలు దక్కాలనేదే కాంగ్రెస్ డిమాండ్ అని పేర్కొన్నారు. ఇక రాహుల్ గాంధీ ఆరోపణలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తోసిపుచ్చారు. లేటరల్ ఎంట్రీ నియామక విధానంలోనూ రిజర్వేషన్లను పాటిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఎన్డీయే సర్కారు 2020లో ఓ మెమోను జారీ చేసిందన్నారు. ఆ మెమోతో ముడిపడిన వివరాలతో ఎక్స్ వేదికగా అశ్వినీ వైష్ణవ్ ఒక పోస్ట్ చేశారు. గతంలో యూపీఏ ప్రభుత్వమే లేటరల్ ఎంట్రీ విధానాన్ని పరిచయం చేసిందని ఆయన తెలిపారు. 2005 సంవత్సరంలో వీరప్ప మొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో ఎస్సార్సీ సైతం లేటరల్ ఎంట్రీ విధానానికి అనుకూలంగా అభిప్రాయాన్ని తెలిపిందని గుర్తు చేశారు. అయితే ఆ విధానంలోనూ రిజర్వేషన్లను పాటిస్తూ ఎన్డీయే సర్కారు ఆదర్శవంతంగా, రాజ్యాంగబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.

## నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్..
### రేవంత్ రెడ్డికి కేటీఆర్ వార్నింగ్


బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తామని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులతో విసుగుచెందిన ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణాన్ని మూసివేస్తూ ఒక బ్యానర్ పెట్టారని తెలిపారు. ఒకవైపు ఇలా నిజామాబాద్‌లో చిన్న వ్యాపారులను వేధించడంలో బిజీగా ఉంటే.. మరోవైపు వరంగల్‌లోని రద్దీ రహదారిపై నిర్వహించిన కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో ఏసీపీ పాల్గొన్నారని వెల్లడించారు. ఈ వేడుకల్లో క్రాకర్స్ కాల్చడం వల్ల అమాయకులు గాయపడ్డారని మండిపడ్డారు.

## రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్న కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి మండిపాటు!



హైదరాబాద్: సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... తాము అధికారంలోకి వచ్చాక దానిని తొలగిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. అనవసర ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. డిసెంబర్ 9 లోపు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తదితరులు పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... దేశంలో విప్లవాత్మక మార్పులకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలు రాజీవ్ గాంధీ హయాంలోనే బలోపేతమయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మార్చుతామని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి




ఉదాహరణకు కూటమి ప్రభుత్వం 50 ఏళ్లకే పెన్షన్ బీసీ,ఎస్సీ,ఎస్టీ , మైనారిటీ ఎప్పటినుంచి ఎప్పటినుంచి ఇస్తారు. మహిళలకు 1500 రూపాయలు .. 18 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న మధ్య వారికి ఇస్తామని చెప్పారు అది ఎప్పటినుంచి ఇస్తారు. ఇవన్నీ పక్కన పెడితే. ప్రస్తుతానికి తల్లికి వందనం.. ఈ ఏడాది ఇవ్వకపోతే ఆర్థికంగా నెలకు 5000 నుంచి 10000 సంపాదించే తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్లలో చదివించే వారి సంఖ్య ఎక్కువగానే ఉన్నది. అమ్మ ఒడి డబ్బులను స్కూల్ ఫీజు కింద జమ చేసుకునేవారు లేదా ఈ తల్లిదండ్రులు కొంత మాత్రం జమ చేస్తూ ఉండేవారు. కానీ ఇప్పుడు అది వేసేలా కనిపించడం లేదు కూటమి ప్రభుత్వం. అయితే ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లలో చదివి పిల్లలను తీసుకోనీ పొమ్మంటూ తల్లితండ్రులకు చెబుతున్నారట.లేకపోతే డబ్బులు కట్టండి అంటూ అడుగుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అసలు తల్లికి వందనం ఇస్తారా లేదా అనే విషయం పైన కూడా క్లారిటీ ఇవ్వలేదు కూటమి ప్రభుత్వం. వచ్చే ఏడాది అని అప్పుడు చెప్పారు. ఇప్పుడు ఇలాంటి వారి పరిస్థితి ఏమవుతుంది. ఒకవేళ ఇస్తామంటే ఎప్పుడు ఇస్తారని.. సరైన ఇన్ఫర్మేషన్ ఇవ్వాలి. వచ్చే ఏడాది నుంచి అయినా ఇస్తాము అంటే అది ఎంతమంది పిల్లలకైనా ఇస్తారా లేకపోతే.. ఒక్కలకు కూడా ఇవ్వకపోతే ఎలాగా అంటూ తల్లిదండ్రులు కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో వారిని రోడ్డుకి పడేసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు తాజాగా పెన్షన్లను తగ్గించేస్తామనే వార్తలు వినిపిస్తున్నాయి.. ఇంతకుముందు వాళ్ళు కూడా పెన్షన్లను లక్ష మందికి, 50 వేల మందికో తగ్గించాలని చూసినప్పుడు రచ్చరచ్చ చేశారు. ఇప్పుడు అనర్హులను తీసేస్తామని చెప్పి వారి మీద ఏదో ఒక ఆరోపణ చెప్పి తీసేసేలా చేస్తున్నారట. ఇది నిజమే అయితే వాస్తవానికి 85 లక్షల మంది రేషన్ కార్డు కేంద్ర ప్రభుత్వం ఓకే చెబితే కోటి 47 లక్షల మంది రేషన్ కార్డు ని అందుకున్నారట. దాదాపుగా 60 లక్షల మంది. అందరినీ అనర్హులుగా తీసేస్తారా.. క్లారిటీ అనేది కూటమి ప్రభుత్వం ఇవ్వాల్సి ఉన్నది. ఇప్పుడు ఆరోగ్యశ్రీ గురించి తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి.. ఆరోగ్యశ్రీ నీ నిలిపివేయడం కూడా చాలామందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయట. విషయం పైన కూడా ఏపీ ప్రజలు అసహనంతో ఉన్నారు. ఇలా ఇవే కాకుండా రైతు భరోసా, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇతరత్రా వాటిపైన కూడా ప్రజలు కూటమిపైన చేయలేదని చాలా అసహనంతో ఉన్నారట.

### పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖపై
## సీఎం చంద్రబాబు సమీక్ష...

ముఖ్యమంత్రికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హత నిబంధన ఎత్తివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు వెల్లడించారు. దీనిపై కేబినెట్ లో చట్ట సవరణ బిల్లు కూడా ఆమోదించినట్టు తెలిపారు. స్థానిక సంస్థల ప్రతినిధులకు గౌరవ వేతనం పెంపు అంశం కూడా నేటి సమీక్ష సమావేశంలో చర్చకు వచ్చింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. ఇక, ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబుకు వివరించారు. 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం... హుస్సేన్ సాగర్‌లోకి భారీగా వరదనీరు



హైదరాబాద్: హైదరాబాద్‌లో మరోసారి భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం సాయంత్రం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బేగంపేట, పంజాగుట్ట, ఉప్పల్, బోడుప్పల్, నాగోల్, కొత్తపేట, సరూర్ నగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది. పలుచోట్ల వర్షం నీరు రోడ్ల పైకి చేరడంతో ట్రాఫిక్ జామ్ అయింది. జీహెచ్ఎంసీ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. నగరంలో భారీ వర్షం కురవడంతో హుస్సేన్ సాగర్‌లోకి వరదనీరు వచ్చి చేరుతోంది. హుస్సేన్ సాగర్‌లో మంగళవారం మధ్యాహ్నం నాటికి నీళ్లు ఫుల్ ట్యాంక్ లెవల్‌ను దాటింది. సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ 513.41 అడుగులు కాగా, మధ్యాహ్నం సమయానికి 513.63 అడుగులకు నీరు చేరుకుంది. సాగర్‌లోకి 1850 క్యూసెక్కుల నీరు వస్తుండగా, గేట్లు ఎత్తి 2100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు

## అది పేలిందంటే, మీ ఇళ్ళతోపాటు మీరూ పోతారు"

ఐర్లాండ్ ,ఇంటర్‌నెట్ డెస్క్ :ఉత్తర ఐర్లాండ్‌లోని కౌంటీ డౌన్ ప్రాంతంలో వున్న న్యూ టౌనార్డ్స్ పట్టణంలో ఒక పెద్దమనిషికి టౌన్ మధ్యలో ఒక స్థలం వుంది. ఆ స్థలంలో తన డ్రీమ్ హోమ్ నిర్మించుకోవాలని ఆ పెద్దమనిషి అనుకున్నాడు. అనుకున్న వెంటనే ఆ స్థలాన్ని భవన నిర్మాణం కోసం చదును చేయడం ప్రారంభించాడు. ఇంతలో భూమిలోనుంచి ఒక పెద్ద ఇనుప వస్తువు బయటపడింది. ఈ వస్తువు ఏంటా అని ఆ వ్యక్తి దాన్ని పగులగొట్టి తెలుసుకోవాలని ప్రయత్నిస్తూ వుండగా, ఆ వస్తువుని మిలట్రీలో పనిచేసి రిటైరైన ఒక సీనియర్ సిటిజన్ చూసి కెవ్వుమని అరిచాడు. దాన్ని పగలగొట్టకండ్రా బాబూ అని అరిచాడు. ఆ తర్వాత అందరికీ అర్థమైన విషయం ఏమిటంటే, ఆ వస్తువు మరేదో కాదు.. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా పేలకుండా భూమిలో మిగిలిపోయిన బాంబు.పొరపాటున ఆ బాంబుని ఆ స్థలం ఓనర్ పగలగొట్టినట్టయితే ఆ టౌన్‌లో సగం భస్మీపటలం అయిపోయి వుండేది. స్థలం ఓనర్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడకి వచ్చారు. భూమిలోంచి బయటపడింది రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి పేలని బాంబు అని కన్ఫమ్ చేశారు. దానిని పగలగొట్టడం కాదు.. కదిల్చినా పేలిపోయే అవకాశం వుంది కాబట్టి, ముందుగా దాన్ని జాగ్రత్తగా నిర్వీర్యం చేసిన తర్వాతే అక్కడ నుంచి తొలగించాలని నిర్ణయించారు. దీని కోసం ఆ బాబుకు చుట్టుపక్కల 4 వందల మీటర్ల చుట్టుకొలతలో వున్న ఇళ్ళన్నిటినీ ఖాళీ చేయించి వాళ్ళని పునరావాస కేంద్రాలకి తరలించారు. ఇళ్ళ ఓనర్లు కొంతమంది మా ఇల్లు వదిలిపెట్టి మేం వెళ్ళం అని భీష్మించుకుని కూర్చున్నారు. అప్పుడు పోలీసులు.. "మీ మొహాలు మండ.. బాంబుని నిర్వీర్యం చేసే ప్రయత్నంలో వుండగా అది పేలిందంటే, మీ ఇళ్ళతోపాటు మీరూ పోతారు" అని చెప్పి వాళ్ళని నయానో భయానో ఒప్పించి తరలించారు. ఇంకా బాంబుని నిర్వీర్యం చేయలేదు. సేఫ్‌గా చేస్తారని ఆశిద్దాం.

### ఒళ్లంతా 14 లోతైన గాయాలు
## మర్మాంగాన్ని ఛిద్రం చేసి హత్య

కలకత్తా : కోల్‌కత్తా ట్రైనీ డాక్టర్ నరకయాతన అనుభవించి చనిపోయిందని అటాప్సీ రిపోర్ట్ స్పష్టం చేసింది. ఆగస్టు 9వ తేదీన ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లో హత్యాచారానికి గురైంది. చనిపోయే ముందు ఆమెని ఎన్ని చిత్రహింసలకు గురి చేశారని రిపోర్ట్ తేల్చి చెప్పింది. శరీరమంతా లోతైన గాయాలయ్యాయి. ఇప్పటికే పోస్ట్‌మార్టం రిపోర్ట్‌పై చర్చ జరుగుతుండగా ఇప్పుడు మరి కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గొంతు పిసికి ఊపిరాడకుండా చేసి చంపినట్టు నివేదికలో తేలింది. అంతే కాదు. అత్యంత దారుణంగా బలవంతం చేసి మర్మాంగానికి గాయమయ్యేలా పాశవికంగా ప్రవర్తించినట్టు రిపోర్ట్ వెల్లడించింది.ఈ నివేదిక ప్రకారం శరీరం మొత్తం మీద 14 గాయాలయ్యాయి. ముఖం, తల, మెడ, చేతులు, ప్రైవేట్ పార్ట్స్..ఇలా అన్ని చోట్లా గాయాలు కనిపించాయి. బలవంతంగా గొంతు నులిమి విలవిలలాడి ప్రాణాలు కోల్పోయేలా చేసినట్టు నివేదికలో వెల్లడైంది. ఇది కచ్చితంగా హత్యేనని స్పష్టం చేసింది. ఊపిరితిత్తుల నుంచి తీవ్ర రక్తస్రావమైందని, పలు చోట్ల రక్తం గడ్డ కట్టుకుపోయిందని రిపోర్ట్ పేర్కొంది. అయితే..ఎక్కడా ఫ్రాక్చర్స్ కాలేదని వెల్లడించింది. బ్లడ్‌తో పాటు శరీరంలో గుర్తించిన ఇతరత్రా ఫ్లూయిడ్ శాంపిల్స్‌ని అనాలసిస్‌కి పంపించారు.

సీబీఐ విచారణ..

ఆగస్టు 9వ తేదీన ఈ దారుణంగా జరగ్గా ఇప్పటి వరకూ కేసులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. హైకోర్టు ఈ కేసు విచారణను సీబీఐకి బదిలీ చేసింది. అన్ని కోణాల్లోనూ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. కాలేజ్ మాజీ ప్రిన్సిపల్‌నీ విచారిస్తున్నారు. బాధితురాలి తల్లిదండ్రులు న్యాయం జరుగుతున్న నమ్మకంతో ఉన్నారు. అటు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటనకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. దీనిపైనా రాజకీయంగా దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రే ఇలా ర్యాలీ చేయడమేంటని మండి పడుతున్నారంతా. బెంగాల్‌కి హోం మంత్రి కూడా దీదీయే.

దీదీపై విమర్శలు..

ఇలాంటి దారుణాలు జరగకుండా శాంతి భద్రతల్ని కాపాడాల్సింది పోయి...ఇలా అందరిలా ర్యాలీ ఎందుకు చేసినట్టు అని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఈ కేసుని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. త్వరలోనే విచారణ చేపట్టనుంది. చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుని విచారించనుంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈ ఘటనను నిరసిస్తూ 24 గంటల పాటు ఆందోళనలు చేశారు. వైద్య సేవలను బహిష్కరించారు. వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ కొన్ని చోట్ల ఈ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి.

## నేడు భారత్ బంద్




న్యూఢిల్లీ :ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ 21న భారత్ బంద్‌కు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది. సుప్రీం కోర్టు తీర్పు వల్ల తమ హక్కులకు భంగం వాటిల్లుతోందని సమితి సభ్యులు వాపోతున్నారు.రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న ఈ తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్లుండి జరిగే బంద్‌లో ఎస్సీ,ఎస్టీ సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి, మహిళలు పాల్గొనాలని కోరారు.ఆగస్టు 1న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సమర్థనీయమని తెలిపింది. ఎస్సీలు చాలా వెనుకబడిన వర్గాలుగా ఉన్నట్లు ఆధారాలున్నాయని.. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకత ఉందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. కొన్ని కులాల్లో వర్గీకరణ చేసే చేసే వెసులుబాటు రాష్ట్రాలకు ఉండాలని ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకర అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పు వెలువరించింది.

## వైద్యులు వీలైనంత త్వరగా విధుల్లోకి చేరండి.. సుప్రీంకోర్టు విజ్ఞప్తి

హైదరాబాద్: కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ గత 10 రోజులుగా వైద్యులు దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. వైద్యుల నిరసనతో ఆసుపత్రుల్లో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యులు సమ్మెను విరమించి తమ విధుల్లోకి చేరాలని దేశ అత్యున్నత న్యాయస్థానం కోరింది. ట్రైనీ వైద్యురాలి హత్యాచార కేసును సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారిస్తున్న విషయం తెలిసిందే. ఆ బెంచ్‌లో జస్టిస్ జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలు ఉన్నారు. విచారణ సందర్భంగా జూనియర్, సీనియర్ డాక్టర్ల భద్రతపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, డాక్టర్ల సమ్మెతో వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. ఈ మేరకు వైద్యులు వెంటనే సమ్మె విరమించి తమ విధుల్లోకి చేరాలని కోరింది. 'వైద్యులందరి భద్రత, సంక్షేమానికి సంబంధించిన విషయాలను కోర్టు పరిశీలిస్తున్నందున.. ప్రస్తుతం విధులకు దూరంగా ఉన్న వైద్యులు వీలైనంత త్వరగా తిరిగి విధుల్లోకి చేరాలని మేము కోరుతున్నాము' అని సుప్రీం ధర్మాసనం తెలిపింది.

వైద్యుల భద్రతకై జాతీయ టాస్క్ ఫోర్స్..

మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. డాక్టర్ల భద్రత గురించి టాస్క్ ఫోర్స్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. మెడికల్ ప్రొఫెషనల్స్ ఎవరైనా సరే.. వారికి సామాజిక భద్రత కల్పించడమే ఆ టాస్క్ ఫోర్స్ ఉద్దేశంగా పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా డాక్టర్ల భద్రత గురించి ఏకాభిప్రాయాన్ని క్రియేట్ చేయాలని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ బృందంలోని సభ్యుల పేర్లను కూడా సుప్రీం వెల్లడించింది. జాతీయ టాస్క్ ఫోర్స్ బృందం జాబితా: సర్జర్ వైస్ అడ్మిరల్ ఆర్ సరిన్, డాక్టర్ డీ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం శ్రీనివాస్ , డాక్టర్ ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్ పురి, డాక్టర్ సౌమిత్ర రావత్, ప్రొఫెసర్ అనితా సక్సేనా(ఎయిమ్స్ కార్డియాలజిస్ట్), ప్రొఫెసర్ పల్లవి సప్రే (ముంబై గ్రాంట్ కాలేజీ డీన్), డాక్టర్ పద్మ శ్రీవాత్సవ్ (ఎయిమ్స్ న్యూరాలజీ) ఉన్నారు. వీరితో పాటు భారత ప్రభుత్వ క్యాబినెట్ సెక్రటరీ, కేంద్ర ప్రభుత్వం హోం కార్యదర్శి, కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి, జాతీయ మెడికల్ కమీషన్ చైర్‌పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్ ఆ జాబితాలో ఉన్నారు.

## మంకీపాక్స్‌పై కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం.. సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు

ఢిల్లీ: మంకీపాక్స్ ప్రపంచదేశాలను వణికిస్తున్నది. ఆఫ్రికా దేశాల్లో పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే. రోజు రోజుకు మంకీపాక్స్ పలు దేశాలకు సైతం విస్తరిస్తున్నది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ మెడికల్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. మంకీపాక్స్‌పై భారత ప్రభుత్వం సైతం అప్రమత్తమైంది. వైరస్‌ను ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన దవాఖానాల్లో బెడ్‌లను రిజర్వ్ చేయడంతో పాటు ప్రధాన ల్యాబ్‌లను సైతం అప్రమత్తం చేసింది. వ్యాధి నిర్ధారణకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో రోగులకు ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేసింది. చికిత్స చేయడంతో పరిశీలనలో ఉంచనున్నారు. ఢిల్లీ పరిధిలో పాజిటివ్ కేసులు నమోదైతే.. సదరు రోగులను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చేర్పించనున్నారు. అలాగే, ఆల్ ఇంఇయా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%)లో ఐదు పడకలను రిజర్వ్ చేశారు. ఆసుపత్రిలో చేరిన రోగుల్లో ఎవరికైనా మంకీపాక్స్ లక్షణాలు కనిపించినా.. మంకీపాక్స్ అనుమానిత కేసులు వచ్చినా వారిని ఆసుపత్రిలోనే ఏర్పాటు చేసిన బెడ్‌పై ఉంచి చికిత్స అందిస్తారు. ఢిల్లీలోని ఎయిమ్స్, రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్, సఫ్దర్‌జంగ్ హాస్పిటల్, లేడీ హార్డింగ్ మెడికల్ హాస్పిల్స్‌ను మంకీపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ అధికారులు కోరారు. అలాగే, వైరస్‌ను ఎదుర్కొనేందుకు రాష్ట్రాల్లోని ఆసుపత్రులకు అవసరమైన మార్గదర్శకాలను సైతం కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ జారీ చేసింది.

# తగ్గిన టమాట పెరిగిన ఉల్లి ధర

## ధరల పెరుగుదలతో పేద ప్రజల కష్టాలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నిన్న నిన్న గాక మొన్న కూరగాయల ధరలు ఆకాశాన్నింటిని నేపథ్యంలో తినడానికి కూరగాయలు చేదు అయిపోయాయి, కిలో టమాట ధర సెంచరీ దిశలో 100 రూపాయలు ధర పలికిన నేపథ్యంలో ప్రస్తుతం టమాట ధర 20 రూపాయల నుంచి 30 రూపాయలు వరకు మార్కెట్లో ధర పరుగుతుంది, టమాట ధర కొంత ఉరట కలిగించినప్పటికీ ఉల్లి ధరకు రెక్కలు వచ్చాయి, మార్కెట్లో ఉల్లి ధర కేజీ 60 నుంచి 70 రూపాయల ధర పలుకుతుంది, పచ్చిమిర్చి కూడా 120 రూపాయలు కేజీ ధర మార్కెట్లో లభిస్తుంది, ఉల్లిగడ్డ ధర పెరగడానికి ప్రధాన కారణం ఆశించిన పంట రాకపోవడం ఉల్లి రైతుల కష్టాలు అంతా ఇంతా కాదు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతాంగం అలమటిస్తున్న నేపథ్యంలో ఈ ధర పలకడం మూలంగా కొంత





ఉపశమనం కలిగిందని రైతులంటున్నారు, లక్షలాది రూపాయల పెట్టుబడును పెట్టి కూరగాయలు ఆకుకూరలు పండిస్తున్న రైతులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ధరల రేటు ఈ విధంగా ఉన్నప్పటికీ దీనికి ప్రధానంగా మార్కెట్లో వ్యాపారస్తులు వినియోగదారులను నట్టేట ముంచుతున్నారని విమర్శలు వస్తున్నాయి, క్వింటాల్ ఉల్లిగడ్డ మీద వ్యాపారస్తులు అదనంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, అధిక ధరలకు మార్కెట్లో వ్యాపారస్తులు ఇష్టం వచ్చినట్లు ధరలు పెట్టి ప్రజల నడ్డి విరుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు వినియోదారులు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా మార్కెట్లో విచ్చలవిడిగా వ్యాపారస్తులు



రోడ్లపై కూరగాయలు ఆకుకూరల వ్యాపారస్తులు నిలువు దోపిడీ చేస్తున్నారని తక్షణమే సంబంధిత తూనికల కొలతల శాఖల అధికారులు స్పందించి వ్యాపారస్తుల మోసాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

# పురుడుపోసిన 108 అంబులెన్స్ టెక్నిషియన్

## సుఖ ప్రసవంలో మగ బిడ్డ జననంతో ఆనందంలో కుటుంబ సభ్యులు.



ఏటూరునాగారం(బిజినేపల్లి)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిజినేపల్లి గ్రామానికి చెందిన కురసం నాగిని అనే గర్భిణికి 8 నెలలు నిండి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. దగ్గర్లోని అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతోఏటూరునాగారం మండలం అంబులెన్స్ కి సమాచారం అందింది విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఈఎంటిశివలింగంప్రసాద్,పైలట్ వినోద్ ఫోన్ లో గర్భిణీ స్త్రీ ప్రస్తుతపరిస్థితితెలుసుకుంటూ ,ధైర్యంగా ఉండాలని, తక్షణ పరిస్తితులో తీలుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ హుటాహుటిన గర్భిణీ స్త్రీ ఇంటికి చెరుకొని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ప్రసవం అయ్యే సమయం రావడం తో ఈఆర్ సిపి డాక్టర్ షర్మిల సూచన సలహాలతో వారి ఇంటి వద్దనే పురుడుపోయ్యగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డలకు కావాల్సిన ప్రథమ చికిత్సను అందించి ఆరోగ్యం గా ఉన్న తల్లి బిడ్డలను మెరుగైన వైద్యం కోసం వాజెడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రసవం అయిన విషయాన్ని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు. 8 నెలలకే పురిటి నొప్పులు వస్తుండగా ఆందోళనలకు గురైన గొత్తికోయ కుటుంబానికి దూరం నుండి మెరుపు వేగం తో వచ్చి సుఖ ప్రసవం చెయ్యగా ఆనందం వ్యక్తం చేశారు. 108 సిబ్బందికి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు,స్థానిక ఆశ వర్కర్ ఉన్నారు.

# బంటుపేట నూతన కార్యవర్గం ఎన్నిక... అధ్యక్షుడిగా కార్తీక్



మెట్‌పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం బంటుపేట కాలని బంటపేట యువ సేన నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. యువసేన అధ్యక్షుడిగా బిట్లుగు కార్తీక్ గౌరవ అధ్యక్షుడిగా కారం మారుతి, ప్రధాన కార్యదర్శి గా కంబ సురేష్, ఉప అధ్యక్షులుగా కారం కిషోర్, కారం శివ క్యాషియర్ గా గుమ్మడి విక్రమ్, సంయుక్త కార్యదర్శి గా బొల్లుమల్ల కిరణ్, సలహా కమిటీ చైర్మన్ దొంగేరి శ్రీనివాస్,సలహా దారులు కారం నరేష్, కంబ అశోక్, గుమ్మడి రవి, గోరమంతుల నవీన్ , కార్యవర్గ సభ్యులు గా కారం అనిల్, కారం రాజశేఖర్, బోలుమల్ల నవీన్ లను ఎన్నుకున్నారు. బంటుపేట యువసేన ఆద్వర్యంలో పట్టణంలో ప్రతి సంవత్సరం వినాయక, దుర్గ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తామని ఈ సంవత్సరం కూడా ఉత్సవాలకు యువ సేన సభ్యులు సిద్ధమైనట్లు వారు తెలిపారు.

# జాతీయ రహదారి పై గుంతలు పూడ్చిన నేషనల్ హైవే అధికారులు



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత పూడ్చి వేయడం జరిగిందని నేషనల్ హై వే ఈ ఈ కె. మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం ఏటూరు నాగారం - చిన్నబోయినపల్లి ప్రధాన జాతీయ రహదారిపై భారీ వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను నేషనల్ హైవే అధికారులు, జాతీయ రహదారిని పరిశీలించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రోడ్డు లేవలింగ్ చెయడం జరిగినదని తెలియపరిచారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు బస్ డిపో వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని రాజీవ్ గాంధీ అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు చేయడం వల్లనే భారతదేశం ఇంత సురక్షంగా ఉన్నదంటే ఆయన సంస్కరాల వల్లనే ఆయన దేశానికి చేసిన సేవలు గాని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గాని ఎప్పటికీ మరువలేము భారతదేశ అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ధృవతార సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ భౌతికంగా ఆయన లేనప్పటికీ ఆయన చేసిన సేవలు మేము ఎప్పటికీ కొనసాగిస్తున్నాం రేపు రాబోయే కాలంలో రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, రైతు మిత్ర కాంగ్రెస్ అధ్యక్షులు పొట్ట రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ యామ రాజయ్య, జాకీర్, రమేష్, గోరువంతుల మారుతి, ప్రదీప్, నరేష్, లింగం, శ్రీను, రవి, రాజు, నరసయ్య, అంజయ్య, గుజ్జేటి రాజారెడ్డి దిలీప్, షేక్ ముఖీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణమాఫీలో ఆంక్షలు ఎందుకు

## లక్ష్యాన్ని సాధించని రుణమాఫీ

## రుణం తీర్చని రుణమాఫీ

## ప్రభుత్వ షరతులపై రైతుల లో వ్యతిరేకత




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం రైతు రుణం తీర్చలేకపోతుందని పలు రైతులు అధికార కాంగ్రెస్ పార్టీపై పూర్తి విరక్తితో ఉన్నారు, చెప్పేది ఒకటి చేసేది మరొకటి ఆయన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత టీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రజల్లోపల విశ్వాసాన్ని కోల్పోతుందని ఎక్కడ చూసినా తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీపై చర్చ కొనసాగుతుంది, గ్రామాలలో రచ్చ కట్టల దగ్గర గ్రామపంచాయతీల దగ్గర రోజు రుణమాఫీపై రైతులు ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారు, రుణమాఫీలో ఎలాంటి ఆంక్షలు విధించకుండా



ఏకకాలంలో మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మూడు విడతలుగా మొక్కుబడిగా మాఫీ చేసి చేతులు దులుపుకుంటుందని రైతులంటున్నారు, రుణమాఫీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రుణం మాఫీ కానీ ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ఒకపక్క చెపుతున్నప్పటికీ రైతులు నమ్మలేని స్థితిలో ఉన్నారు,ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టినప్పటికీ రోజు రోజుకు దిగజారిపోతుంది అసలు విషయ అని ప్రభుత్వం ప్రజలకు చెప్పకుండా కేవలం ఇప్పటివరకు మూడు విడుదలలో 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కింద మాఫీ చేసింది, మొత్తం 35 లక్షల మంది రైతులు ఉన్నట్లు ఇందుకోసం 31 వేల కోట్ల రూపాయల నిధులు అవసరమవుతాయని స్పష్టంగా ప్రభుత్వమే ప్రకటించింది, కానీ తీరా చూస్తే రాష్ట్ర ఖజానాలలో చిల్లి గవ్వలేక ఆర్థిక సంక్షేపంలో రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్న ఈ సమయంలో వేల రూపాయల నిధులు సమకూర్చలేక కాలయాపన చేస్తూ అనేక కండిషన్లు, క్రొర్రీలు, షరతులు రుణమాఫీలో పెట్టడం రైతులను మోసం చేయడానికి అని విమర్శలు వస్తున్నాయి, నిధులు లేక రుణమాఫీ ప్రక్రియ అందరికీ అందడం లేదు, మళ్లీ నిధులు వస్తే తప్ప రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలుస్తుంది, అంతేకాక రిజర్వ్ బ్యాంకుతో ప్రభుత్వం చేసుకున్న లోపాయకారి ఒప్పందం ప్రకారం అప్పు కోసం రిజర్వ్ బ్యాంకు ను ఆశ్రయించిన ప్రభుత్వానికి ఆర్బిఐ కొన్ని డిమాండ్లను పెట్టినట్లు తెలుస్తుంది, 2 లక్షల వరకు రుణమాఫీ జరిగినప్పటికీ 2 లక్షల నుంచి ఆ పైన ఉన్న రుణ మాఫీ రైతులకు మాఫీ చేయాలంటే 2లక్షల రుణం కంటే పైన ఎక్కువ ఉన్న డబ్బులను బ్యాంకులకు తిరిగి చెల్లించాలని షరతులు పెట్టినట్టు తెలుస్తుంది, అందుకోసమే ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండు లక్షలకు మించి రుణం తీసుకున్న ప్రతి రైతు ముందుగా బ్యాంకుకు చెల్లించాలని కండిషన్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని రైతుల ప్రశ్నిస్తున్నారు, రెండు లక్షలకు పైన ఎంత అప్పు ఉన్న ప్రభుత్వం ఇవ్వవలసిన రెండు లక్షల రూపాయలను ఎందుకు ఇవ్వడం లేదని ఎక్కడ చూసినా ప్రశ్నల వర్షం కురుస్తుంది, రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమం ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కేవలం మాఫీ చేయలేక మాయమాటలు చెబుతుందని రైతుల అంటున్నారు, వెంటనే ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు పైన రుణం ఉన్న రైతులకు కూడా వెంటనే రెండు లక్షల రూపాయల అప్పును బ్యాంకులకు చెల్లించాలని ఆ తర్వాత మిగతా ఎక్కువ కలిగిన బాకీని రైతులు బ్యాంకులకు చెల్లించి రెన్యువల్ చేసుకుంటారని ఈ విషయంపైన మంత్రులు స్పందించాలని రైతులు కోరుతున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీతో పాటు ఆరు



గ్యారెంటీ పథకాలను కూడా వెంటనే అమలు చేయాలని రైతు భరోసా కింద ఎకరాకు 7500 చెల్లించాలని లేనిపక్షంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చెప్పిన గుణపాఠం కాంగ్రెస్ పార్టీకి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు రైతులంటున్నారు, వచ్చేస్తానికి సంస్థలు ఎన్నికల్లో లోపు అన్ని పథకాలను అమలు చేస్తే తప్ప కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం నమ్మకం ప్రజలకు కలుగుతుందని పలువు అంటున్నారు,

# వనపర్తి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు!!

(గౌతమ్ న్యూస్): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు వనపర్తి పట్టణంలో మంగళవారం రాజీవ్ గాంధీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ గారు మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి రాజీవ్ గాంధీ





విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 80 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని రాజీవ్ గాంధీ గారు అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి రాజీవ్ గాంధీ ఒక దూర దృష్టితో భారతదేశాన్ని అగ్ర రాజ్యాంగ తీర్చిదిద్దాడు అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు చేయడం వల్లనే భారతదేశం ఇంత సురక్షంగా ఉన్నదంటే ఆయన సంస్కరాల వల్లనే ఆయన దేశానికి చేసిన సేవలు గాని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గాని ఎప్పటికీ మరువలేము భారతదేశ అనేక రంగాలలో అభివృద్ధి చేసిన ధృవతార సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ భౌతికంగా ఆయన లేనప్పటికీ ఆయన చేసిన సేవలు మేము ఎప్పటికీ కొనసాగిస్తున్నాం రేపు రాబోయే కాలంలో రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది మా తెలంగాణ ముఖ్యమంత్రి నాయ కత్వంలో మా గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి నాయకత్వంలో మేము ముందుకు వెళ్తాం అని పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ నక్క రాములు సుమిత్ర యాదగిరి లక్ష్మీ రవి యాదవ్ భువనేశ్వరి శ్యామ్ జయసుధ మధు గౌడ్ విభూతి నారాయణ సోషల్ మీడియా కన్వీనర్ ధారపోగు వెంకటేష్, సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ జంపన్న భాష నాయక్ వినోద్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది,

# రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి.

ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తిచేయాలి. 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి. నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై వర్క్ షాప్ నిర్వహణ. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఎల్ .ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి. రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం ఖమ్మం







సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సి.ఎస్. శాంతి కుమారి,ఇతరఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తొ కలసి ఈ విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా కొనసాగుతున్న పిఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): పిఆర్టీయూ టీఎస్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో నేడు సభ్యత్వ నమోదు కార్యక్రమం, జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ మహబూబాబాద్ , జడ్.పి.హెచ్.ఎస్ ఈదులపూసపెల్లి జడ్.పి.హెచ్.ఎస్ జమాండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ కంబాలపల్లి, ఎంపీపీఎస్ గాంధీపురం ఎంపీపీఎస్ అనంతారం, యూపిఎస్ రెడ్యాల పాఠశాలల నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని, 2003 డిఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపచెయ్యాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం పోస్టులు 5,000 మంజూరు చేసి బి.ఈ.డి అభ్యర్థులకు కూడా ప్రమోషన్లు ఇవ్వాలని, 50% ఫిట్మెంట్తో వెంటనే పిఆర్సీ ఇవ్వాలని , ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి ఎంఈఓ, డైట్ లెక్చరర్ , కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని 010 ద్వారా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి భూక్యా రామోజీ నాయక్, రాష్ట్ర బాధ్యులు వై.ఉమాదేవి, గుగులోత్ హాల్యా నాయక్, హెచ్.శంకర్, కే.నాగరాజు, కే.సుజాత, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



మానుకోట జిల్లా/చిన్నగూడూరు(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా, చిన్న గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుండి మురళి మరియు సోషల్ మీడియా అధ్యక్షులు బాదవత్ సురేష్ ఆధ్వర్యంలో



మన ప్రియతమ నాయకులు మాజీ మంత్రివర్యులు, అందరి అభిమాన నాయకుడు డి.ఎస్.రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు చిన్న గూడూరు మండల కేంద్రంలో దాశరథి సెంటర్లో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్న గూడూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డిఎస్ రామ్ సింగ్ నాయక్, మాజీ ఎంపీపీ వల్లూరి పద్మ వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సంకినేని మంగపతి రావు, ప్రధాన కార్యదర్శి కరేధార సింగ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె చెన్నయ్య, బంటు ఉపేందర్, పిల్లి శ్రీరాములు, చిన్నగూడూరు మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య, మండల నాయకులు భర్తపురం కొమురెల్లి, గంధసిరి వెంకన్న, చెక్కల శ్రీను, మూల శ్రీనివాసరెడ్డి, కారుపోతుల శంకర్, యాకి గంగరాజు, సత్యం, మునిగేటి యాకుబ్ రెడ్డి, అంజి, జోసెఫ్, ఇస్మాయిల్, పాషా, 10 గ్రామాల యూత్ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



ఏటూరునాగారం(రామప్ప)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మంగళవారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ను రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని రాష్ట్ర



పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తొ కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, భూపాలపల్లి, వర్ధన్నపేట, ఎమ్మెల్యేలుసత్యనారాయణరావు, నాగరాజు, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పి షభరిష్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు, జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విషతుల్యమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసి భావితరాలకు ముప్పు కలిగిస్తుంది

### మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ప్రకృతి సహజ సిద్ధమైన ఉత్పత్తులను వినియోగించి, కాలుష్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కల్పవృక్ష ఆయుర్వేద ఓ.పీ.సీ.పీ.వీ.టీ ఆధ్వర్యంలో సేంద్రీయ సాగు పంట ఉత్పత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి క్లాత్ సంచులు, బ్యాగులను వినియోగించాలన్నారు. సేంద్రియ సాగు పంటలు మానవాళి కి ఆరోగ్య రక్షణ అని అన్నారు. రసాయన ఎరువులు క్రిమిసంహారక మందుల వాడకంతో పండించిన పంటలతో తయారుచేసిన ఆహార ఉత్పత్తులు కలుషితమై ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. విషతుల్యమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసి భావితరాలకు ముప్పు కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ శ్రీనివాస్, వెంకన్న, కల్ప వృక్ష కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలోని ఖాళీలను భర్తీ చేయండి!!

### నిరుద్యోగ మహిళ అభ్యర్థుల డిమాండ్!!

### మెరిట్ సాధించిన అభ్యర్థులకే అవకాశం ఇవ్వాలి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అనగారిన వర్గాలలోని బాలికలకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో 2004 సంవత్సరంలో అప్పటి భారత ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను దేశవ్యాప్తంగా నెలకొల్పింది, కానీ కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చాలీచాలని



సిబ్బందితో అన్యమైన విద్యకు అణగారిన బాలికలు దూరమె పోతున్నారు, కేజీబీవీ పాఠశాలలు ప్రారంభించడమే తప్ప పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతులతో పాటు ముఖ్యంగా సిబ్బంది కొరత కొట్టుమిట్టాడుతుంది, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనపర్తి నాగర్ కర్నూల్, జిల్లాలలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో సిఆర్టి, పిజిటి పోస్టులు ఖాళీగా ఏర్పడి నెలల తరబడి అవుతున్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో సర్వ శిక్ష అభియాన్ రాష్ట్ర అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, 2023లో కేజీబీవీ పాఠశాలల్లో సిఆర్టి, పిజిటి పోస్టుల కోసం నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలో మెరిట్ సాధించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వందలాదిమంది నిరుద్యోగ మహిళలు తమ ఉద్యోగం ఎప్పుడు వస్తుంది అని ఎదురుచూస్తున్నారు, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులను ప్రభుత్వం భర్తీ చేసిన నేపథ్యంలో గతంలో కేజీబీవీ పాఠశాలలో పనిచేసిన అనేకమంది సిఆర్టి, పిజిటి నిరుద్యోగ మహిళలు గురుకుల ఉపాధ్యాయులుగా వెళ్ళిపోవడంతో ఏర్పడ్డ ఖాళీలను మెరిట్ లిస్ట్ ప్రకారం భర్తీ చేయకుండా సంబంధిత అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకులు లోపల లోపల ఔట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి కుట్ర చేస్తున్నారని అప్పట్లో మెరిట్ సాధించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ మహిళ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి జిల్లాలో మొత్తం 18 ఖాళీలు ఉన్నాయని వాటిని గతంలో మెరిట్ సాధించిన అభ్యర్థుల ద్వారానే పార్టీ చేయాలని ఔట్సోర్సింగ్ పద్ధతికి స్వస్తి చెప్పాలని పలువురు నిరుద్యోగ మహిళా అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు, ఈ విషయంపై కేజీబీవీ జిల్లా అధికారిని వివరణ



కోరగా ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఎట్టి పరిస్థితుల్లో పార్టీ చేసే ప్రసక్తే లేదని ప్రభుత్వపరంగా ఆదేశాలు రాగానే గతంలో మెరిట్ సాధించిన అభ్యర్థుల ద్వారా రోస్టర్ పాయింట్ మెరిట్ ప్రకారం కేజీబీవీలో సీఆర్టీ పిజిటి పోస్టులు భర్తీ చేస్తామని జిల్లా అధికారి తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలు ఏర్పడ్డాయని వాటి భర్తీ చేయుటకు ప్రభుత్వం నుంచి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు, మొత్తం మీద కేజీబీవీ పాఠశాలల్లో ఏర్పడ్డ పిజిటి, సి ఆర్ టి పోస్టులను వెంటనే న్యాయబద్ధంగా ఇంట్రెస్ట్ లో ఉత్తిగత సాధించిన మహిళ అభ్యర్థుల నుంచి పార్టీ చేయాలని ఎలాంటి అక్రమాలు అవినీతికి తావు లేకుండా పార్టీ చేసి న్యాయం చేయాలని పలువురు నిరుద్యోగ మహిళలు డిమాండ్ చేస్తున్నారు,

## డీసీసీ కార్యక్రమంలో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డిసిసి పార్టీ కార్యాలయంలో జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల అనుసారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ 1944 ఆగష్టు 20 -1991 మే 21న, ఇందిరా గాంధీ, ఫిరోజ్ ఖాన్ ల పెద్ద కుమారుడు, భారతదేశ 6వ ప్రధానమంత్రిగా గాంధీ 1984, అక్టోబరు 31 న తల్లి మరణంతో ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయం పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ, భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించినవారిలో అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్.టి.టి.ఈ చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. ఇతని వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. భారతదేశానికి ఐటీ రంగాన్ని తీసుకువచ్చిన ఘనత, కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు.



రాజీవ్ గాంధీ ఎన్నికల ర్యాలీలో 21 మే 1991న ఆత్మాహుతి బాంబర్ ద్వారా హత్య చేయబడ్డారు. 1991లో ఆయన ప్రజాసేవకు భారతరత్న పురస్కారం పొందారు. భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సభకు హాజరైన ప్రముఖులు అర్బన్ అధ్యక్షులు ఘణపురం అంజన్న పూలమాల వేసి నివాళులర్పించారు, జిల్లా నాయకులు ఎండి హరుణ్, టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భుక్యా శ్రీను, ఓబిసి స్టేట్ జాయింట్ సెక్రెటరీ పింగ్రాల రాందాస్, మైనార్టీ నాయకులు ఫెరోజ్, ఫయాజ్, రియాజ్, జమీల్, ఖలీల్, మహమ్మద్ అలీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకురాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ, సరోజ, విజయలక్ష్మి పద్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రతి ఒక్కరు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం

### శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ శ్రీ దనసరి సూర్య

ఏటూరునాగారం(మంగపేట)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఫాదర్ కొలంభో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లి మెడికర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నప్ప రెడ్డి వారి బృందంచేటైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ,లివర్,గుండె,కిడ్నీ,కాళ్ళ నొప్పులు.మొదలగు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది దాదాపుగా సుమారుగా 800 నుండి 900 వందల మందికి పైగా మెగా వైద్య శిభిరానికి హాజరై వారి ఆరోగ్యా సమస్యలును చూపించుకొని విజయవంతం చేయడం జరిగింది. ఈ వైద్య శిభిరం లో ప్రజలు మాట్లాడుతూ సీతక్క గారు ఇప్పుడే కాదు ఎప్పుడైనా ఎక్కడ ఉన్న ప్రజల కోసంమే పని చేస్తుంది అని అన్నారు పట్టణ కేంద్రం లో ప్రవేట్ హాస్పటల్ కి వెళ్తే లేని పోని సమస్యలు ఉన్నాయని ఎక్కువ మొత్తంలో డబ్బులు అవుతున్నాయి. కానీ ఎలాంటి క్యాంపులు పెట్టీ ప్రజల అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని వైద్య శిబిరం నిర్వహించడం మాలాంటి పెద ప్రజలకు బాగుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి,



బీసీ సెల్ జిల్లా ఉప అధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహా రావ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు టీవీ హిదయాతుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, మండల కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగం భాను, ఉప అధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శి లు చెట్టుపల్లి ముకుందాం, బడిశా ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు ఎస్కె హుసేన్, తాతినేని హరికృష్ణ, మండల సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొమరం బాలన్న,బసరికాని హరికృష్ణ, నాగార్జున, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, నరేష్,ఎడ్ల అర్జున్, బూర్గుల సతీష్, మీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న కలెక్టర్ ఆఫీసులో నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై సూచనలు సలహాలు ఇచ్చుటకు అన్ని రైతు సంఘాల వారికి ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ఇందు మూలముగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,ఈ చట్టం పై అవగాహన కలిగిన ఎవరైనను, తెలంగాణా రాష్ట్రంలో ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం 2024 పై సూచనలు, సలహాలు, చర్చించుటకు తేది: 24.08.2024, శనివారం నాడు సాయంత్రం 3.00 గంటలకు ఐ డి ఓ సి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయము నందు చర్చించబడును. కావున నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం- 2024 పై మీ సలహాలు, సూచనలు చర్చించుటకు ఆహ్వానించనైనది. ఇట్టి సమావేశము నందు నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం నందలి అంశాలు తప్ప ఇతర అంశాలను చర్చించకూడదు. ఏమైన ఇతర సమస్యలు ఉన్నట్లయితే ప్రజావాణి నందు దరఖాస్తును సమర్పించగలరని లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో సిఆర్టి పిజిటి పోస్టుల భర్తీ చేయండి!!



### నిరుద్యోగ మహిళ అభ్యర్థి బావణ్య

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో సిఆర్టి, పిజిటి పోస్టులు భర్తీ చేయకపోవడం మూలంగా నిరుద్యోగ మహిళ అభ్యర్థులు తీరని నష్టాలకు గురవుతున్నారని వనపర్తి జిల్లా సమీపంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన భావణ్య ఆవేదన వ్యక్తం చేశారు, వనపర్తి జిల్లాలో 18 సిఆర్టి పిజిటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని 2023 సంవత్సరంలో విందుకోసం ఎంట్రన్స్ పరీక్ష రాసి ఉద్యోగాల కోసం నిరీక్షణ చేస్తున్న కూడా సంబంధిత విద్యాశాఖ అధికారులు కస్తూర్బా గాంధీ విద్యాలయ రాష్ట్ర అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె ఆరోపించారు, ఎంట్రస్ పూర్తయినప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడుస్తున్నా కూడా ఇప్పటికీ ఖాళీలను భర్తీ చేయకపోవడం పట్ల ఆమె తీవ్ర అసంతృప్తిని ఆవేదన వ్యక్తపరిచారు, జిల్లాలో దాదాపు 500 మంది నిరుద్యోగ మహిళ అభ్యర్థులు ఈ పోస్టుల కోసం ఎన్నో నెలల నుంచి ఎదురుచూస్తున్న కూడా సంబంధిత కేజీబీవీ అధికారులు విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే వనపర్తి జిల్లాల్లో కేజీబీవీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సిఆర్టి పిజిటి పోస్టులను గతంలో ఎంట్రెన్స్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ మహిళ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ పోస్టులలో ఎలాంటి రాజకీయ జోక్యం తగదని కొంతమంది కుట్రపూరితంగా ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించడానికి చేస్తున్న ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బావన్య హెచ్చరించారు,

## సింగరేణి వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులందరికీ పని కల్పించాలి

**సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ పరిధిలో గత అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులు అందరిని పనిలోకి తీసుకోవాలని,కొత్తగా వచ్చిన టెండర్లో కొన్ని సాంకేతిక కారణాలను చూపెట్టి కొద్ది మందిని మాత్రమే పనికి తీసుకోవడం సరికాదని,ఈ సమస్యను సివిల్ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.మంగళవారం నాడు కార్పొరేట్ లో వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో వాటర్ సప్లై అనేది అత్యంత అత్యవసర విభాగమని ఈ పనిలో ఎటువంటి జాప్యం జరిగినను సింగరేణి కార్మికులందరికీ మంచినీటి కొరత ఏర్పడుతుందని తీవ్ర సమస్యలకు కారణం అవుతుందని హెచ్చరించారు.సుమారు 20 సంవత్సరాలు పైగా నుండి ఈ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని ప్రస్తుత టెండర్ లో సివిల్ అధికారులు కొన్ని సాంకేతిక కారణాలను చూపించి కొంతమందిని మాత్రమే పనికి తీసుకొని మిగిలిన వారందరినీ పక్కన పెట్టడం సరికాదని, తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరినీ పనిలోకి తీసుకోవాలని, యాజమాన్యం అంతర్గత సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు క్రిష్టాఫర్, పిట్ కమిటి కార్యదర్శి జీడి రమేష్, ప్రవీణ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక ముందే మొత్తం వ్యర్థాలు, పట్టికలు కుప్పలు తెప్పలు

**బి.అజయ్ సారథి రెడ్డి 22వ వార్డ్ కౌన్సిలర్**

**సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహబూబాబాద్ మున్సిపాలిటీ**



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మున్సిపల్ చైర్మన్ కమిషనర్ నోముల రవీందర్, డి.ఈ కు విజ్ఞప్తి 22వ వార్డు పాలకేంద్రం నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రధాన రోడ్డు మరియు హిందూ స్మశానవాటిక ముందు మార్వాడి స్మశాన వాటిక పక్కన పాత ఇంటి నిర్మాణాల శిథిలాలను ఇటుకలు కండరాల్లో



చెత్తాచెదారం, మురుగు వ్యర్థాలను గత కొన్ని రోజుల నుండి వేయడంతో అపరిశుభ్రంగా దుర్వాసనతో ఉన్నది కొందరు ప్రైవేట్ వ్యక్తులు తమ పాత ఇంటి నిర్మాణాల ఇటికలు పెంకలు మట్టి రాళ్లు వగైరా తీసుకొచ్చి ఇక్కడ వేస్తున్నారు. ముఖ్యంగా ఎనిమిది వందల గజాల మున్సిపాలిటీ సంబంధిత మల్టీపర్పస్ భవన స్థలంలో ఈ రకమైన దుస్థితి నెలకొని ఉన్నది అదేవిధంగా హిందూ స్మశాన వాటిక ముందే మొత్తం వ్యర్థాలు పట్టికలు కుప్పలు కుప్పలుగా పోసి వెళుతున్నారు కావున తగు చర్యలు తీసుకొనగలరని, ముఖ్యంగా విశాలమైన ఈ రోడ్డును గ్రీనరీగా మార్చడానికి ప్రత్యేక మైన తగిన చర్యలు తీసుకొనగలరని, అందుకోసం ఈ రోడ్డు బ్యూటిఫికేషన్ కింద అభివృద్ధి చేయుటకు రోడ్ సైడ్ ఉన్న విశాలమైన ప్రాంతంలో గ్రావెల్ పోసి చెట్లు, పూల మొక్కలు బెంచీలు ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందని తెలియజేస్తున్నాను కావున తగు చర్యలు తీసుకొనగలరు అని బి.అజయ్ సారథి రెడ్డి 22వ వార్డ్ కౌన్సిలర్ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహబూబాబాద్ మున్సిపాలిటీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట్ల వెంకన్న, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుంది

**పులిమామిడి నవీన్ గుప్త మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు**



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): తెలంగాణలోని రైతులందరికీ తేది 12/12/20218 నుండి 09/12/2023 మధ్య రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణ మాఫీ జరుగుతుంది. ఏవైనా సాంకేతిక కారణాల వలనగానీ లేదా ఆధార్ కార్డ్ , రేషన్ కార్డ్ లింక్ కాకపోవడం వలన కానీ , బ్యాంకులు లిస్ట్ పంపే సమయములో కొందరి పేర్లు పంపకపోవడం వలన కానీ అతి కొద్ది మందికి రుణ మాఫీ కాలేదో వారికి కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి లేదా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అర్హులైన రైతులకు రుణ మాఫీ చేయడం జరుగుతుంది. ప్రతిపక్షాల వాళ్లు వాల్ల రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వము పై విమర్శలు చేస్తున్నారు తప్ప రైతుల కోసం ఆలోచన చేయట్లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వములో 2014 ఎన్నికల మేనిఫెస్టో లో లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని చెప్పి 2018 ఎన్నికల వరకు చేయనేలేదు, అలాగే 2018 ఎన్నికలలో లక్ష రూపాయల రుణ మాఫీ ఏక కాలములో చేస్తామని చెప్పి విడతల వారీగా అతి కొద్ది మందికే రుణ మాఫీ చేశారు, చాలా మంది కి రున మాఫీ జరిగిందని మొబైల్ ఫోన్లకి మెసేజెస్ వచ్చాయి తప్ప అకౌంట్ లలో డబ్బులు జమ కానే లేదు, అలాంటి వీళ్లు రాజకీయ దురద్దేశం తో మా ప్రభుత్వం పై విమర్శలు చేయడం పద్ధతి కాదు. మా రేవంతన్న ఆద్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక వారి రాజకీయ స్వ ప్రయోజనాలకోసం విమర్శలు చేయడం తగదు. కొంతమంది బారాసా నాయకులు మా రుణ మాఫీనీ లొట్టపాసు రుణమాఫీ అని వెక్కిరింత మాట్లాడడం తగదు. వాళ్ల ప్రభుత్వములో ఏం జరిగిందో ఆలోచించుకోవాలని కోరారు.

## రుణమాఫీ కాలేదని రైతుల రాస్తారోకో...




బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో రైతులు ఇల్లెందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు.సీఎం రేవంత్ రెడ్డి స్పందించి బయ్యారం మండల రైతు రుణమాఫీ విషయంలో చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం..... బ్యాంక్ అధికారులు రైతుల



పేర్లు పంపించే విషయంలో అవకతవకలు జరిగి టెక్నికల్ ప్రాబ్లం వల్ల బయ్యారం మండల రైతుల రుణమాఫీ విషయంలో అన్యాయం జరిగింది. అదే విధంగా రేషన్ కార్డు ప్రకారం రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే పైన ఉన్న రుణాలను కట్టమని షరతులు కాకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి.కావున దయచేసి మా రైతులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాం.రాస్తారోకో విషయం తెలుసుకున్న ఎస్ ఐ తిరుపతి రుణ మాఫీ కానీ రైతులకు నచ్చచేప్పి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం తో ఆందోళన విరమించారు.

## 24 వ వార్డులో మీరు మీరుచేసే ఆగడాలను అరికట్టడానికి, మా సిపిఐ పార్టీ యే కరెక్ట్....!

**చింతకుంట్లవెంకన్న 24 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా(2020)లో పోటీచేసినా అభ్యర్థి**



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట మున్సిపాలిటీ 24 వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా ఉన్నా మారినేని వెంకన్న వైస్ చైర్మన్ కావడానికి అతను ఒక్కడే గొప్పవాడు, అతనికే అర్హత ఉన్నదని అంటు సోషల్ మీడియాలో రాస్తున్నారు. మరి కాంగ్రెస్ పార్టీలో వైస్ చైర్మన్ కావడానికి అర్హత ఉన్న వారు లేరు అని మీ భావన కదా. మద్దతు ఇచ్చిన ఇతర పార్టీల్లో లేరా ఇలా వాళ్ళను అవమానిస్తే మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీలవారు ఎలా స్పందిచాలో వాళ్ళకు తెలుసు. స్పందిస్తారని ఆశిస్తున్నాము. అప్పటికే ఎంపీటీసీ గా ఓడిపోయిన మారినేని వెంకన్న ని అడుగు. 2014 సం,,లో మున్సిపాలిటీ ఎన్నికల్లో (నీకు) చెల్లని రూపాయికి, పోటీగా మార్నేని కుటుంబా నికి సంబంధించిన రక్త సంబందిత కుటుంబం నుండి మార్నేని రఘు, సమీప బంధువులైన వీరమల్ల మురళి, శంతన్ రామరాజు ప్రత్యర్థులుగా ఎన్నికల్లో నిలబడి ఉన్నారు కదా, ఆయన అంత గొప్పవాడే అయితే, ఆయన పై ఎలా నిలబడ్డారు. ఇలాంటి ముఖ్య సందర్భంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలం మాత్రమే వెన్నుదన్నుగా నిలిచి గెలిపించినం. మద్దతు ఇచ్చి గత 18 వ వార్డులో ఒంటి చేత్తో గెలిపించి రాజకీయ బిక్ష పెట్టిన చరిత్ర సిపిఐ పార్టీది. ఆరోజు ఆయన గెలవకపోతే ఈరోజు ఈస్థితి ఉండకపోవు కదా! ఈ వాస్తవం గ్రహించాలి మీరు ఇలా మాట్లాడితే ఎలా చరిత్ర తెలుసుకొ.....! స్మశాన వాటిక గురించి ప్రస్తావించారు కదా, దాని పూర్వపరాలు ఇదివరకే నీకు తెలుసు అయినా కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నావు. దీని గురించి దివంగత బిక్కన్ సాబ్ కుటుంబ సభ్యులను అడుగు, దివంగత రాంబాయమ్మ కుటుంబ సభ్యులను అడుగు, అదేవిధంగా జగన్ కాలనీ వాసులను అడుగు, నంద మూరినగర్ కాలనీ వాసులను అడుగు, వారే పూర్వా పరాలు చెప్పుతారు. ఎర్రోజు అశోక్ అనే జర్నలిస్ట్ అతన్ని మీరు, మీనాయకులు తప్పుడు సమాచారంతో ఉసిగొల్పారని మాకు తెలుసు మీరు, మీనాయకుల పాత్ర మాకు రూడీ అయింది. ఇంకా ఇతరులు కొందరు అతని వెనుకున్నారని కూడా మాకు తెలుసు. అతని చర్యల పై చట్టరీత్య చర్యలు తీసుకో వడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమంలో అతడు మీలాగే వెకిలి మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్పినం. ఆ విషయం నీకు తెలియదా.....! ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారి పై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుంది. బీఆర్ఎస్ కౌన్సిలర్ కు, కాంట్రాక్టర్ కు వెన్నమల్ల అజయ్ ఇచ్చిన కరెక్ట్ సమాధానం మర్చి పోయారా.....! మీ కౌన్సిలర్ ఎస్సారెస్పీ కాలువను ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణం చేసుకున్నది వాస్తవం కాదా? ఆధారాలు మా దగ్గర ఉన్నవి చర్చకు సిద్ధమా. మాల కమ్యూనిటీకి సంబంధించిన స్మశాన వాటికను మాజీ ఎమ్మెల్యే, మీ నాయకుడు కలిసి ఆక్రమించాలని ప్రయ త్నం చేసింది వాస్తవం కాదా. ఫాతిమా హైస్కూలు స్థలాన్ని, స్మశానవాటిక అని పార్కుఆనీ, క్రీడాప్రాంగణం ఆనీ, రోడ్డు పేరుతో 23 వ వార్డులో (2)ఎకరాల స్థలాన్ని మీ నాయకులు, బీఆర్ఎస్ స్థానిక కౌన్సిలర్లు, మాజీ ఎమ్మెల్యే కలిసి ఆక్రమించుకొని పంచు కోవాలని చూసింది వాస్తవం కాదా చర్చకు సిద్ధమా....! కొత్త స్మశన వాటిక పేర దళితులైన పుచ్చకాయల కుటుంబాలకు సంబంధించిన భూమిని అధికార అండతో అక్రమంగా బలవంతంగా తెరాస కౌన్సిలర్ మరినేని వెంకన్న మరియు కాంట్రాక్టర్లు మారినేని కిరణ్ ప్రమేయం ఉన్నది నిజం కదా...!, ఇందిరా కాలనిలో దళితుల భూములను లాక్కొని బీఆర్ఎస్ కార్యాలయం పేరుతో కట్టిన దాంట్లో మరియు జీమ్ము (క్రీడప్రాంగణం)ల పేరుతో గిరిజన భవన్ పక్కన భూమి లాక్కున్న దాంట్లో మీ కౌన్సిలర్ పాత్ర లేదా అప్పుడు ఏమైంది నీ దళిత ప్రీతి.....! మూడుకోట్ల జంక్షన్ నుండి మారినేనివెంకన్న ఇండ్లు పాత కలెక్టర్ ఆఫీస్ రోడ్డు వరకు మీ కౌన్సిలర్, మాజీ ఎమ్మెల్యే కలిసి 80 ఫిట్ల రోడ్డు పేర ప్రజల ఇండ్లను కూల్చి వేయాలని కుట్రలు చేసిన దాంట్లో మీనాయకుడి పాత్ర లేదా ప్రజలకు తెలుసు. సిపిఐ పార్టీ నిజాయితీగా ప్రజలతో కలిసి కొట్లాడి 66 ఫీట్ల రోడ్డు సాధించాం అప్పుడు మీరు ఎక్కడ...! ఎవరు ఎవరికి కరెక్టో కాలమే సమాదానం చెబుతుంది.

## గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలి. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి.**

గార్ల(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం గార్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధులను పరిశీలించారు.మొదటగా స్టేషన్ పరిసరాలను పూర్తిగా పరిశీలించి సిబ్బంది పరిశుభ్రతపై మరింత





శ్రద్దను వహించాలని సూచించారు. వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు, ఇతర ప్రాపర్టీ ని వీలైనంత త్వరగా తొలగించి పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలను ఆహ్లాద్దకరంగా మార్చాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను, స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను, సిబ్బంది విధుల వివరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ న్యాయం చేకూర్చే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. రికార్డులను కేసులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎటువంటి పెండెన్సీ లేకుండా చూసుకోవాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది డయల్ 100 పై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంఘటన స్థలాలకు వీలైనంత త్వరగా చేరుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా



యువత చెడు వ్యసనాలకు బారిన పడకుండా గ్రామాలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టిసారిస్తూ బాధితుల నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు గురించి అడిగి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, గార్ల బయ్యారం సీఐ రవి కుమార్, డి.సి.ఆర్.బి సీఐ సత్యనారాయణ,ఎస్.ఐ జీనాథ్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

**బస్టాండ్ చౌరస్తాలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జములయ్య, అంగన్వాడీల నిరసన**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం :పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్త నగరంలోనీ హాస్పటల్లో జూనియర్ డాక్టరుగా పనిచేస్తున్నటువంటి మహిళా ట్రైని డాక్టర్ ని సామూహిక అత్యాచారం చేయడంతో పాటు అతి కిరాతకంగా హత్య చేసినటువంటి దుండగులను వెంటనే శిక్షించాలని ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన భారతదేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు నేటికీ కొనసాగుతున్నాయని దీనికి కారణం పాలక ప్రభుత్వాలేనని ఆరోపించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి మహిళా ముఖ్యమంత్రి అయి ఉండి దోషులను పట్టుకోడానికి సంబంధిత అధికారులను ఆదేశించకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళ ముఖ్యమంత్రి ఉన్న దగ్గరే మహిళలకు రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఆస్పత్రి యజమాన్యం అక్రమాలకు పాల్పడి అనేక రకమైన చట్ట వ్యతిరేక




కార్యకలాపాలు ఆసుపత్రిలో జరుగుతున్నాయని పసిగట్టిన లేడీ డాక్టర్ ని టార్గెట్ చేసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో నేరస్థులు ఎంతటి వారైనా విడిచి పెట్టకుండ వారిని అరెస్టు చేసి బహిరంగంగా ఉరి తీసే వరకు సిపిఐ పార్టీగా పోరాడుతూనే ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు గోనె మణి, వెంకటరమణ, కృష్ణవేణి, జానకి, కళావతి, సుశీల, నాగమణి, రామలక్ష్మి, శారద, లావణ్య, శైలజ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మిస్సింగ్

**ఆచూకీ కోసం తండ్రి పోలీస్లకు పిర్యాదు**



పెద్దేముల్ (గౌతమ్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ వయస్సు 32 సంవత్సరాలు అనే వ్యక్తి గత పది రోజుల నుంచి కనపడటం లేదని అతని తండ్రి శివప్ప పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. దాంతో పెద్దేముల్ పోలీస్లు శ్రీనివాస్ తెలుపు రంగులో, కుడి చంపాపై భాగంలో మచ్చ ఉంటుందని ఆచూకీ తెలిసిన వ్యక్తులు సమాచారం ఇవ్వాలని తెలిపారు. శ్రీనివాస్ గత సంవత్సరం నుంచి మతిస్థిమితం లేని వ్యక్తిగా తిరిగేవాడని తండ్రి పిర్యాదులో పేర్కొన్నారు.

## వరకట్నం కేసులో ఆరుగురికి జైలు శిక్ష తో పాటు జరిమానా..

మరిపెడ (గౌతమ్ న్యూస్): భూపాలపల్లి గ్రామానికి చెందిన మల్లెల రాజశేఖర్ మరియు తన తల్లి, తండ్రి ,అన్న,చెల్లి, బావ లకుతొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత 3 సంవత్సరములు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారా ని, మరిపెడ ఎస్ఐ బి.సతీష్ తెలిపినారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం 2022వ సంవత్సరంలో సీతారాంపురంకు చెందిన ప్రవళికకు, భూపాలపల్లికి చెందిన మల్లేరు రాజశేఖర్ తో వివాహం జరిగింది. అనంతరం అదనపు కట్నం తీసుకు రమ్మని కుటుంబమంతా వేదించగా 2022లో మల్లెల ప్రవళిక అట్టి విషయంపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ ఐ ఆర్.భిక్షపతి గారు కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్ట్ లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ ,స్వప్న గార్లు వాదించారు కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత, మల్లెల రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులకు మూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు . కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ రాజు కుమార్ గౌడ్, ఎస్ఐ బి. సతీష్ అభినందించారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

## నూతన బ్రిడ్జి నిర్మించాలని రైతులు,గ్రామస్తుల వేడుకోలు



బయ్యారం(గౌతమ్ న్యూస్): బయ్యారం మండలంలోని మారుమూల గ్రామాలైన కాచినపల్లిలో ఉన్న రైతులకు తమ భూములు కొత్తగూడెంలో



ఉన్నాయి. ఈరెండు గ్రామాల మధ్యలో వాగు ఉండటం దానితో వాగు ప్రవహించిన ప్రతి సారీ పొలాల్లోని మొక్కజొన్న చేను దగ్గరికి వెళ్లాలంటే కర్రల సాయంతో వాగు దాటాల్సి వస్తుంది. ఈ వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని అధికారులకు,గత ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకో లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు, నేటి ప్రభుత్వం,స్థానిక నియోజక వర్గ శాసన సభ్యులు స్పందించి బ్రిడ్జిని నిర్మించాలని రైతులు,గ్రామస్తులు కోరుతున్నారు.

## కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) నమోదు చేసిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని రోస్ అవెన్యూ కోర్టు మంగళవారం ఆగస్టు 27 వరకు పొడిగించింది. కేజ్రీవాల్ కస్టడీ గడువు నేటితో ముగియడంతో తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు ఆయనను హాజరుపరిచారు. కేజ్రీవాల్కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు బుధవారం నిరాకరించింది. కేజ్రీవాల్ అరెస్టును కొనసాగించాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై.. న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్లతో కూడిన ధర్మాసనం సీబీఐకి నోటీసులు జారీ చేసింది. మేం ఎలాంటి మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం లేదని కేజ్రీవాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి ధర్మాసనం తెలిపింది. నోటీసు జారీ చేస్తామని పేర్కొంది. ఈ అంశంపై తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్పై సుప్రీంకోర్టు సీబీఐకి నోటీసులు జారీ చేసింది. విచారణ సమయంలో సీబీఐ తరఫు నుంచి ఎవరూ కోర్టుకు హాజరు కాలేదు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో సీబీఐ అరెస్టును కొనసాగించాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ను కోరారు. ఆగస్టు 23లోగా సీబీఐకి సమాధానం చెప్పాలని కోరిన సుప్రీంకోర్టు.. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది.

## ఆ సమయంలో తీసుకున్న రుణాలను కచ్చితంగా మాఫీ చేస్తాం




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాక ముందు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేసింది. ఇప్పటికే దాదాపు అందరికీ రుణాలు మాఫీ అయ్యాయి. కొందరికి మాత్రం రుణామాఫీ జరగలేదు. దాంతో.. ఆ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా వారికి క్లారిటీ ఇచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్ . రైతు రుణమాఫీ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.. ఈ మేరకు మాట్లాడుతూ రైతు రుణమాఫీపై ఈ కామెంట్స్ చేశారు. రుణమాఫీపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తాము కచ్చితంగా 2018 డిసెంబర్ 12వ తేదీ నంచి 2023 డిసెంబర్ 9 లోపు రూ.2 లక్షల రుణాలు పొందిన రైతులందరికీ మాఫీ డబ్బులు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర తమ ప్రభుత్వానిదే అన్నారు. పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులకు ఏం చేశారో చెప్పాలని ఆయన నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసినప్పటికీ 8 సీట్లు కూడా దాటలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇక రాఖీ పండుగను రాష్ట్రంలో ఎంతో సంతోషంగా జరుపుకొన్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రయాణికులు ఆరోజు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ సదుపాయాన్ని వినియోగించుకున్నారని చెప్పారు. ఈ పండగ రోజు ఏకంగా ఆర్టీసీకి రూ.15 కోట్ల ఆదాయం వచ్చిందని అన్నారు. ఇక సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కానీ.. ఈ విషయంపై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లుగా కూలుస్తామని మాట్లాడుతున్నారనీ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

## ‘అధికారం పోయినా అహం తగ్గలేదు’..
## కేటీఆర్‌పై విరుచుకుపడ్డ సీఎం రేవంత్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర సెక్రటేరియట్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. రాజీవ గాంధీ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు. సెక్రటేరియట్ ముందు తన తండ్రి విగ్రహాన్ని పెట్టుకోవాలని కేటీఆర్ భావిస్తున్నారని అన్నారు. పదేళ్లు మౌనంగా ఉన్నవాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దేశం కోసం చనిపోయిన రాజీవ్‌గాంధీపై కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కల అని సీఎం రేవంత్ అన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో డిపాజిట్లు కూడా దక్కించుకోలేదన్నారు. అంతకుముందు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సోమాజిగూడలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి రేవంత్ పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ ఒక స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. పారిశ్రామిక విప్లవం, కంప్యూటర్, ఐటీని భారత్‌కు పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

## బాలినేని శ్రీనివాస్ రెడ్డి పిటిషన్ పై హైకోర్టు విచారణ..!



మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి పిటిషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలలో వీవీ ప్యాట్లల్లో ఓట్లు సరిపోల్చా లని మాక్ పోలింగ్ వద్దని పిటిషన్ వేశారు బాలినేని. అయితే ఇవాళ బాలినేని తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. సుప్రీం కోర్టు జడ్జి మెంట్ ప్రకారం ఈవీఎం, వీవీ ప్యాట్లను లెక్కించి సరిపోల్చాలని కోరాం. అందుకు విరుద్ధంగా ఎన్నికల సంఘం మాక్ పోలింగ్ నిర్వహిస్తోంది. పోలింగ్ కు ముందే మాక్ పోలింగ్ ఒకటికి రెండు సార్లు మెషీన్ల సామర్థ్యం చూసేందుకు చేపడతారు. ప్రీ మాక్ పోలింగ్ నిర్వహించిన ఎన్నికల అధికారులు మళ్ళీ పోస్ట్ మాక్ పోలింగ్ చేయటం సుప్రీం తీర్పుకు విరుద్ధం. దీనివల్ల పిటిషనర్ కోరుతున్న విధంగా ఓట్ల లెక్కింపు సరిపోల్చటం కుదరదు. ఓడిపోయిన వ్యక్తి ఓటర్లు ఈవీఎంలలో వేసిన ఓట్లు వీవీ ప్యాట్లు గా మారినపుడు అవి కూడా సరిపోయినపుడు మాత్రమే సంతృప్తి చెందుతారు. అలా కాకుండా మాక్ పోలింగ్ చేయటం వల్ల ఏం తేలదు. ఎన్నికల సంఘం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కు అనుగుణంగా మాత్రమే ఇక్కడ వ్యవహరించాల్సి ఉంది అని బాలినేని తరఫున న్యాయవాది తెలిపారు. అయితే ఈ పిటిషన్ లో తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసింది హైకోర్టు.

## మాజీ సీఎం జగన్‌కు రాఖీలు కట్టేందుకు పోటీపడిన మహిళలు



వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి ఇండిగో విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్వాగతం పలికారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాఖీలు కట్టేందుకు మహిళలు పోటీపడ్డారు. చాలా మంది మహిళలు జగనన్న అంటూ ఉత్సాహంతో అరిచారు. అభిమాన నాయకుడికి రాఖీ కట్టే అవకాశం రావడంతో మహిళలు ఆనందంలో మునిగిపోయారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి గన్నవరం నుంచి తాడేపల్లి నివాసానికి బయల్దేరారు.

# లంకలో ఎన్నికల సందడి




చాన్నాళ్లుగా అందరూ ఎదురుచూస్తున్న శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడింది. వచ్చే నెల 21న జరగబోతున్న ఎన్నికల్లో 39 మంది అభ్యర్థులు ఖరారయ్యారు. శ్రీలంక దివాలా తీసి ఎంతటి విపత్కర పరిస్థితులో చిక్కుకున్నదో అందరికీ తెలుసు. 2022లో అధ్యక్ష భవనంపై, పార్లమెంటుపై ప్రజానీకం దాడి చేయటంతో అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్స, ఆయన కుటుంబ పరివారం దేశం విడిచి పరారయ్యారు. అంతకు మూడేళ్ల ముందు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గొటబయ, ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానిగా ఆయన సోదరుడు మహిందా రాజపక్స తిరుగులేని మెజారిటీతో ఎన్నికయ్యారు. ఈమధ్య బంగ్లాదేశ్‌లో అచ్చం ఇలాంటి ఘటనలే జరిగి ప్రధాని షేక్ హసీనాకు పదవీభ్రష్టత్వం తప్పలేదు. రెండేళ్లనాటి శ్రీలంక పరిణామాలు చూశాకైనా ఆమె జాగ్రత్తగా అడుగులు వేసివుంటే ఇలా జరిగేది కాదు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్నవారు తమ గతాన్ని మాత్రమే కాదు... బంగ్లాదేశ్ వర్తమానాన్ని కూడా గమనంలోకి తీసుకోవాల్సివుంటుంది. ఏవో సాకులు చెప్పి ఎన్నికలు వాయిదా వేసే సంస్కృతి శ్రీలంకలో ఏనాటి నుంచో కొనసాగు తోంది. ప్రస్తుత అధ్యక్షుడు రనిల్ విక్రమసింఘే ప్రధానిగా ఉన్నప్పుడు 2017లో ప్రొవిన్షియల్ కౌన్సిళ్ల ఎన్నికలను వాయిదా వేశారు. అప్పటికి ఏడేళ్ల నుంచి ఇదే వరస. చిత్రమేమంటే 2022లో అంతగా జనాగ్రహం చవిచూశాక కూడా దేశంలో ఎన్నాళ్ల నుంచో మూలనపడివున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిధులు లేవన్న కారణంతో విక్రమసింఘే వాయిదా వేశారు. నిజానికి అధ్యక్ష ఎన్నికలు సైతం ఈ మాదిరే ‘వాయిదా’ తోవన పోతాయని చాలామంది అనుకున్నారు. వెంటనే ఎన్నికలు జరపాలంటూ వివిధ వర్గాలనుంచి నిరుడు డిమాండ్ వచ్చింది. కానీ దేశం ఇంకా ఆర్థికంగా కోలుకోలేదన్న కారణాన్ని చూపి వాయిదా వేశారు. మొత్తానికి ఎన్నికల కోలాహలం మొదలైంది. రెండున్నర దశాబ్దాల తర్వాత మొదటిసారిగా రాజపక్స కుటుంబం హవా లేకుండా ఎన్నికలు జరగబోతున్నాయి. తన కుటుంబం కోల్పోయిన పరువు ప్రతిష్ఠలను పునరుద్ధరించటమే ధ్యేయంగా మాజీ ప్రధాని మహిందా రాజపక్స తనయుడు 38యేళ్ల నామల్ రాజపక్స శ్రీలంక పొదుజన పెరమున(ఎస్ఎల్‌పీపీ) తరఫున పోటీ చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు రనిల్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అయిదు దశాబ్దాలు యునైటెడ్ నేషనల్ పార్టీ (యూఎన్‌పీ) నాయకుడిగావున్నా స్వతంత్రుడిగా నిలబడ్డారు. గతంలో యూఎన్‌పీని చీల్చి సమగి జన బల వేగయ (ఎస్‌జేబీ) పార్టీని స్థాపించి ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సజిత్ ప్రేమదాస కూడా అధ్యక్ష స్థానానికి పోటీపడుతున్నారు. అయితే ఇతరుల కన్నా వామపక్ష అనుకూల నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ (ఎన్‌పీపీ) అధినేత అనూర కుమార దిస్సానాయకే విజయావకాశాలు ఎక్కువని లంకలో ప్రధాన సర్వే సంస్థ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ పాలసీ (ఐహెచ్‌పీ) చెబుతోంది. అదే నిజమైతే దేశ రాజకీయాలు కొత్త మలుపు తిరగటం ఖాయం. మొదటి నుంచీ ఎస్ఎల్‌పీపీ, యూఎన్‌పీలే ప్రధాన పక్షాలుగా పోటీపడుతున్నాయి. కానీ 2020 పార్లమెంటు ఎన్నికలకు ముందు సజిత్ ప్రేమదాస నిష్క్రమించాక ఆ పార్టీ దయనీయ స్థితిలో పడిపోయింది. ఆ ఎన్నికల్లో యూఎన్‌పీకి దక్కింది కేవలం ఒక్క స్థానం మాత్రమే. దశాబ్దాలుగా అనుసరించిన విధానాల వల్ల దేశం ఆర్థికంగా చాలా గడ్డు స్థితిలో పడిందన్నది వాస్తవం. ముఖ్యంగా రాజపక్స సోదరుల హయాంలో తమిళ టైగర్లను అణిచేయటానికి సాయం చేసిన దగ్గర్నుంచి చైనా పలుకుబడి విస్తరించింది. ఆ తర్వాత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించే నెపంతో అది భారీయెత్తున అప్పులిచ్చింది. క్రికెట్ స్టేడియం, విమానాశ్రయం, హంబన్‌తోటా నౌకాశ్రయం వంటివన్నీ చైనా నిర్మాణరంగ నిపుణుల నేతృత్వంలో కళ్లు చెదిరే రీతిలో నిర్మించారు. కానీ వీటి బకాయిలు తీర్చడానికొచ్చేసరికి అంతా తారుమారైంది. చివరకు హంబన్‌తోటాలో అనుకున్న రీతిలో కార్యకలాపాలు పుంజుకోకపోవటంతో దాన్ని చైనాకే 99 యేళ్ల లీజుకు ఇవ్వాల్సివచ్చింది. దేశాన్ని చైనాకు తాకట్టు పెడుతున్నారని విపక్షాలు చేసిన ఆరోపణలన్నీ రాజపక్స సోదరులు తీసుకొచ్చిన మెజారిటీవాదం, దేశభద్రత వగైరా అంశాలతో కొట్టుకు పోయాయి. కానీ మూడేళ్లకే ప్రజలకు తత్వం బోధపడి తిరుగుబాటు చేశారు. 2022లో దేశం దివాలా తీశాక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) దాదాపు 300 కోట్ల డాలర్ల రుణం ఇచ్చింది. అయితే ఆర్థిక రంగంలో పెనుమార్పులు తీసుకురావాలన్న షరతు విధించింది. వ్యవస్థాగత సర్దు బాట్ల పేరుతో ఆ ప్రక్రియ ప్రస్తుతం అమలవుతోంది కూడా. కనుక ఎన్నికల అనంతరం విజేత ఎవ రైనా ఈ ప్రక్రియను కొనసాగించాల్సిందే. ప్రస్తుత అభ్యర్థుల్లో ఎన్‌పీపీ అధినేత అనూర కుమార దిస్సానాయకే ఒక్కరే అవినీతి మరక అంటని నేత. కావడానికి వామపక్ష అనుకూల సంస్థే అయినా సింహళ జాతీయవాదాన్ని ప్రవచించే జనతా విముక్తి పెరుమున రాజకీయ విభాగమే ఎన్‌పీపీ. ఒకపక్క తన పూర్వపు ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని చూసే చైనా... మొదటి నుంచీ లంకకు అన్ని విధాలా తోడ్పడుతున్న భారత్ ఈ ఎన్నికల సరళిని జాగ్రత్తగా గమనిస్తున్నాయి. ఇప్పటికే బంగ్లాలో భారత్ అనుకూల నేత హసీనా పదవి కోల్పోయారు. ఇదే అదనుగా లంకలో మళ్లీ తన హవా కొనసాగించాలని చైనా చూస్తోంది. అయితే చైనా వల్లే అప్పుల ఊబిలో కూరుకుని నిండా మునిగిన లంకలో అదంత సులభం కాదు. ఏదేమైనా జనామోదంతో ఏర్పడే ప్రభుత్వం వల్లే శ్రీలంక ప్రస్తుత కష్టాలు తీరతాయి.

# బీసీ గురుకుల సొసైటీలో అతిథి బోధకులకు అన్యాయం!



రాష్ట్రం ఏర్పడిన తర్వాత బడుగు వర్గాల పేదలకు విద్యను అందించేందుకు ప్రభుత్వం బీసీలకు 327, ఎస్సీలకు 268, ఎస్టీలకు 188, మైనార్టీలకు 205, జనరల్ కేటగిరీకి 35... ఇలా మొత్తం 1022 గురుకులాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. వీటి నిర్వహణలో ఎన్నో సమస్యలు ఉన్నవి. ముఖ్యంగా అతిథి బోధకుల టర్మినేషన్ సమస్య ప్రధానంగా మారింది. రెగ్యులర్ నియామకాలకు మంగళం పాడిన పాలకులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌ను కాదని, కారు చౌక వేతనాలతో విధులను నిర్వహిస్తారన్న ఉద్దేశంతో గంటల ప్రకారంగా అతిథి బోధకులను నియమించారు. వీరు ఐదు వేల మందికి పైగా ఉన్నారు. తమ శ్రమను, శక్తిని కూడగట్టి అహర్నిశలు శ్రమించి గురుకులాల అభివృద్ధికి ఆలంబనగా నిలిచారు. వీరికి 3 నుంచి 10ఏళ్ళకు పైగా సీనియారిటీ ఉంది. సీనియారిటీ లేని పేరుతో నిబద్ధత గలవారిని మహాత్మ జ్యోతిబా బీసీ గురుకుల సొసైటీ యాజమాన్యం తొలగిస్తున్నది. ఇందులో గెస్ట్‌ల శ్రమకు తగ్గ జీతాలు పెంచాలని, పన్నెండు నెలల వేతనాలు ఇవ్వాలని, సీనియారిటీలను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌ను పక్కదారి మల్లించే కుట్ర ఉంది. సొసైటీ సెక్రెటరీ నుంచి వెలువడిన పలురకాల ఉత్తర్వుల ప్రకారం సీనియార్టీని పరిగణనలోకి తీసుకొని, ఏ పోస్టుకు ఏ స్కూలుకు ఎవరు రెగ్యులర్ బోధకులు వస్తే ఆ సంస్థలో గెస్ట్ ఫ్యాకల్టీ చివరలో ఉన్నారో వారిని జూనియర్‌గా భావించి టర్మినేట్ చేయాలి, కానీ అలా చేయడం లేదు. పాఠశాల స్థాయికి పీజీ అభ్యర్థులను నియమించుకొని బీఈడీ ఉన్నవారిని తొలగిస్తున్నారు. కొన్ని చోట్ల పాఠశాల బోధకులను కాదని జూనియర్ కళాశాల బోధకులను, వివిధ పోటీ పరీక్షల శిక్షణ కోసం మధ్యలోనే విధులను మానేసి తిరిగి అదే పాఠశాలలో చేరిన వారిని, ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడకు (ఉపాధే ప్రయారిటీగా) వెళ్ళినవారిని, మరో నిరుద్యోగికి ఉపాధి కల్పిస్తున్న క్రమంలో డిప్యూటేషన్ ఇచ్చిన వారిని, వివిధ పోటీ పరీక్షలకు వయసురీత్యా పోటీపడలేని వారిని... ఇలా అనేక రకాలుగా ఉన్నవారిని స్టేషన్‌లో జూనియర్‌గా గుర్తించి టర్మినేట్ చేస్తున్నారు. ఈ విషయమై సీనియర్ గెస్టులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఎంజెపిటిబిసి గురుకుల సొసైటీ సెక్రెటరీ, ఆయా జిల్లాల కలెక్టర్లను సంప్రదించారు. సొసైటీ నిర్వాహకులకు టర్మినేషన్‌లను మొదలుపెట్టినప్పుడు అర్థం కాలేదు గానీ, రోజులు గడిచిన క్రమంలో సీనియార్టీలను ప్రామాణికంగా తీసుకోవాలని వచ్చిన వినతులతో అర్థం అయ్యింది. పైవారు ఇచ్చిన ఉత్తర్వులని రీజినల్ కో–ఆర్డినేటర్ (ఆర్‌సిఓ)లు, ప్రిన్సిపల్‌లు ఖాతరు చెయ్యలేదు. ఈ ప్రిన్సిపల్స్, ఆర్‌సిఓలు ఒకప్పుడు రెగ్యులర్ బోధకులే. రెగ్యులర్ బోధకుల డే, నైట్, స్టడీ అవర్‌లలో డ్యూటీలు చేస్తామన్న కొద్దిమందినీ, పలు సార్లు టర్మినేటైన వారిని బంధు ప్రీతితోనో, తమ కులం లేదా వర్ణం అన్న కారణంగానో, లేదా మతం అన్న కారణంగానో గెస్ట్ ఫ్యాకల్టీగా రిక్రూట్‌మెంట్ చేసుకున్నారు. ఈ అంశంలో ఇలా చాలా అంశాలు ఇమిడి ఉన్నందున గెస్టు ఫ్యాకల్టీల విషయంలో ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల సోసైటీలో ఏ విధంగా నిర్వహించారో అదేవిధంగా బీసీ గురుకుల సోసైటీలో కూడా శాస్త్రీయ విధానాన్ని ఎంచుకుని నిర్వహించాలి. అంతర్జాతీయ విద్యా వ్యవస్థలలో రిక్రూట్‌మెంట్ 1:18 నిష్పత్తి ప్రకారం జరగాలి. లేదా భారతదేశ విద్య వ్యవస్థలో సంస్కరణలు కావాలని నివేదించిన కొఠారి కమిషన్ ప్రకారం 1:30 లేదా 35 ప్రకారమైనా జరగాలి. వాటికి భిన్నంగా 1:50గా మారిపోయిన పరిస్థితిని ప్రస్తుతం గురుకుల విద్యా సంస్థలలో చూస్తున్నాం. దీని ప్రకారం రెగ్యులర్ నియామకాలతో పాటు గెస్ట్ ఫ్యాకల్టీల అవసరమూ ఏర్పడుతుంది. కావున రెగ్యులర్ నియామకాలతో పాటు వివిధ రకాల గెస్ట్ ఫ్యాకల్టీల ద్వారా, ఇందులో సొసైటీ సీనియారిటీ, సక్రమవిధులు, బోధనలో సామాజిక బాధ్యత, తదితరమైనవి ప్రయారిటీగా వెయిటేజ్ ఇచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి, మంత్రివర్గం, క్లుప్తంగా ప్రజాప్రతినిధులంతా చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

# సులభ వ్యాపార విధానాలకు కార్మికులే సమిధలు!



సులభ వ్యాపార విధాన భావనకు పురుడు పోసి, పెంచి పోషించినది ప్రపంచ బ్యాంక్. మొదటగా 2002లో ‘వ్యాపారం చేయడం’ నివేదిక ద్వారా ఈ విధానాలకు పునాది వేసింది. వ్యాపార ప్రారంభం, నిర్మాణాల అనుమతులూ, విద్యుత్ లభ్యతా, ఋణ పరపతీ, పన్నులూ తదితర వర్తక విధానాలు సులువుగా, ప్రోత్సాహకంగా ఉన్నాయా లేదా అన్నవి సులభ వ్యాపారానికి ముఖ్యం. వివిధ దేశాలు వాటి సులభ వ్యాపార విధానాలకు రూపమిచ్చాయి. ప్రపంచ బ్యాంకు వాటిని బేరీజు వేసి ఒక సులభ వ్యాపార సూచీలోకి కుదించి ఏటా దేశాల శ్రేణిని ప్రకటిస్తూ వచ్చింది. మెరుగైన సూచీతో పెట్టుబడులకు అనువుగా ఉండేందుకు భారత్ లాంటి దేశాలు పర్యావరణ, భద్రతా చట్టాలను కూడా సులభ వ్యాపార విధానాల పరిధిలోకి తెచ్చాయి. సులభ వ్యాపార విధానాన్ని అమలు చేస్తున్న తెలుగు రాష్ట్రాలలో తరచూ పారిశ్రామిక ప్రమాదాలు జరిగి, ఏటా వందల ప్రాణాలు పోతున్నాయి. వాటిని అరికట్టడానికి నిజాయితీగా జరుగుతున్న ప్రయత్నాలు శూన్యం. ప్రమాదం జరగగానే హడావుడి. అంతే. తరువాత షరా మామూలే. సులభ వ్యాపార విధానాలని సమర్థవంతంగా అమలుపరుస్తున్న సింగపూర్, జర్మనీ, స్వీడన్‌లలో, ప్రతి లక్షమంది కార్మికులకీ పారిశ్రామిక ప్రమాద మరణాలు సగటున ఒకటి కంటే తక్కువ. అవి రమారమి జపాన్‌లో 2, తెలంగాణలో 6 (ఒక పత్రికలో వార్త ఆధారంగా కట్టిన లెక్క). నిజానికి తెలంగాణలో మరణాలు కొన్ని రెట్లు ఉండే అవకాశం వుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) ప్రపంచ దేశాల పనిలో ప్రమాద గణాంకాలు సేకరించి నివేదికలు విడుదల చేస్తుంది. ఆ నివేదికలలో భారత గణాంకాలు లేవు. భారత్ పనిలో భద్రత విషయంలో 52 అంతర్జాతీయ ఒడంబడికలపై సంతకం చేయలేదు. పైగా బలహీనమైన, అసమగ్రమైన పర్యావరణ చట్టాలను ఇంకా బలహీనపరచి దానిని సులభ వ్యాపారానికి ప్రోత్సాహకంగా భావిస్తున్నారు. కోవిడ్ కాలంలో రెడ్ కాటగిరీ మందుల పరిశ్రమలనూ, తరువాత ఇథనాల్ ఇంధన పరిశ్రమలనూ పర్యావరణంపై స్వల్ప ప్రభావం చూపే పరిశ్రమల కేటగిరీలోకి మార్చారు. వాటికి పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక సమర్పించి ప్రజాభిప్రాయ సేకరణ చేయవలసిన నిబంధనను తొలగించారు. తెలుగు రాష్ట్రాలలో మార్చిన నిబంధన పరిధిలో వందల సంఖ్యలో మందుల పరిశ్రమలకు అనుమతులిచ్చారు. కంపెనీలు నిర్మాణం చేపట్టినపుడు ప్రజలు తిరగబడ్డారు. గట్టుప్పల్‌లో ప్రజలు ఉద్యమించి వ్యతిరేకించిన కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ జరపలేకపోయింది. అదే పరిశ్రమ నూతన విధానంలో అనుమతి తెచ్చుకుని నిర్మాణం చేయడానికి ఉపక్రమించగానే ప్రజలు మళ్ళీ తిరగబడ్డారు. అలాగే మునుగోడు, తురకల ఖానాపూర్, ఇంకా ఎన్నో గ్రామాలలోనూ అడ్డ తోవలో ఇచ్చిన అనుమతులను ప్రజలు తిరస్కరించారు. ఇథనాల్ పరిశ్రమలకు నీటి వనరులు భారీగా కావాలి. నిజంగా ఎంత నీరు వాడుతున్నారన్న అధ్యయనం లేదు. ఆంధ్రాలోని ఒక ఇథనాల్ కంపెనీ నీటి వనరులు చాలక విస్తరణను తెలంగాణకు మార్చుకుంది. తెలంగాణలో ఒక కంపెనీ అనుమతి కంటే దాదాపు మూడు రెట్లు నీరు వాడినట్లు ప్రజల ఫిర్యాదులతో బయటపడింది. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సింగపూర్‌ని ఆదర్శంగా ప్రకటిస్తుంటాయి. కాని అక్కడి పాలనా ప్రమాణాలను పట్టించుకోవు. అక్కడ పనిలో భద్రత పాటించని బాధ్యులైన వారికి జైలు శిక్షలు వేస్తారు. ఒక రవాణా కంపెనీ డైరెక్టర్ శిక్షణ లేకుండా ఎక్స్‌కవేటర్ వాడి ఒక కార్మికుడి మరణానికి కారణమైనందున అతనికి 5 నెలల 2 వారాల జైలు శిక్ష వేశారు. నవంబర్ 2014లో, హ్యూస్టన్ నగర పరిసరాల్లోని లాపోర్ట్‌లో మిథైల్ మెర్కాప్టాన్ అనే అత్యంత విషపూరితమైన, మండే వాయువును సుమారు 24,000 పౌండ్లు గాలిలోకి విడుదల చేసింది డ్యూపాంట్ సంస్థ. అది నలుగురు కార్మికులను చంపడంతో పాటు, ఇతర డ్యూపాంట్ ఉద్యోగులనూ గాయపరిచింది. ఇంకా చుట్టుపక్కల ప్రాంతాలకూ విస్తరించడంతో మరికొంతమంది ప్రజలు గాయపడ్డారు. డ్యూపాంట్ నేరాన్ని అంగీకరించడంతో మొత్తంగా కోటీ, 90 లక్షల డాలర్ల జరిమానా విధించి దానిలోని 40 లక్షల డాలర్లతో ఆ ప్రాంతాన్ని జరిగిన పర్యావరణ హాని నుండి పునరుద్ధరించాలని కోర్టు ఆదేశించింది. ఆస్ట్రేలియాలో 2023లో పనిలో భద్రతా ఆరోగ్యం చట్టాన్ని కార్మికుల మరణాలను హత్యా నేరంగా పరిగణించి 20 సంవత్సరాల వరకూ జైలు శిక్ష, కోటీ 80 లక్షల డాలర్ల వరకూ జరిమానా విధించేలా సవరించారు. మన దేశంలో సులభ వ్యాపార సంస్కరణల కోసం నియంత్రణ సంస్థలను దిష్టి బొమ్మలుగా మార్చారు. అవి ప్రజల సొమ్ముతో నడుస్తున్నా ప్రజల కోసం పనిచేయవు. పర్యావరణ, ప్రజారోగ్య, కార్మికుల ఆరోగ్య ప్రాణ రక్షణలకు గాక వ్యాపార ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా పని చేస్తాయి. అలా వాటిని మార్చారు. వృత్తిపరమైన సవాళ్ళను ఎదుర్కొని వాటికి పరిష్కారాలు కనుగొనే అవసరం, సంస్కృతీ ఆ సంస్థలలో లేక ఉద్యోగ ధర్మానికి తగ్గ నైపుణ్యం ఎదగడం లేదు. ఉదాహరణకి పర్యావరణ మంత్రిత్వ శాఖ, కాలుష్యనియంత్రణ మండలీ జవాబు దారీ లేని నిపుణుల కమిటీల పేరుతో అనుమతి నిర్ణయాలు తీసుకుంటాయి. ఆ కమిటీలకు స్వతంత్ర ప్రతిపత్తి లేదు. కమిటీలలో నిజమైన నిపుణులూ అరుదు. ఇక ఫాక్టరీ విభాగాన్ని చూస్తే, ప్రధానంగా ప్రమాదాలు రసాయన కంపెనీలలో జరుగుతున్నా సంబంధిత నైపుణ్యమున్న అధికారులు కరవయ్యారు. ప్రమాద నివారణ చర్యలు కనపడవు. ప్రమాదం జరిగిన తరువాత ప్రజలకు వివరించడం చేయరు. పత్రికలలో ఊహాగానాలు వస్తుంటాయి. సరైన ప్రమాద దర్యాప్తు సామర్థ్యం లేదు. అదే ప్రమాదాలు మళ్ళీ మళ్ళీ జరుగుతున్నాయి. జులై 2020లో విశాఖ సాల్వెంట్స్‌లో జరిగిన ప్రమాదమే సాహితి ఫార్మాలో జూన్ 2023లో జరిగింది. ఏలూరు జిల్లా అక్కిరెడ్డి గూడెంలో జరిగిన పోరస్ లాబ్స్ పేలుడు ప్రమాదంలో పదిమంది చనిపోయారు. దర్యాప్తులో జాతీయ హరిత ట్రిబ్యూనల్‌కి తప్పుడు కారణాలు చూపారు. ఆ రియాక్టర్‌లో రసాయన చర్య జరిగేటప్పుడు ఉత్పన్నమయ్యే ఉష్ణాన్ని తొలగించడానికి చల్లబరచే వ్యవస్థ లేదు. అది సరి చేయకుండా అశాస్త్రీయ పద్ధతులలో ఉత్పత్తి కొనసాగిస్తున్నారు. భద్రత పట్ల కంపెనీల అలక్ష్యానికి నియంత్రణ సంస్థల నిర్వహణా లోపాలు తోడై సహేతుక మార్పులు జరగడమే లేదు. అదే తప్పు ఎస్‌బి ఆర్గానిక్స్, చందాపూర్‌లో జరిగింది. చల్లబరిచే వ్యవస్థ లేక ఉష్ణోగ్రత పెరిగి రియాక్టర్ పేలిపోయింది. ఆరుగురు చనిపోయారు. పంతొమ్మిదిమంది గాయపడ్డారు. ఏళ్లుగా ఫాక్టరీ అధికారులూ, కాలుష్య నియంత్రణ అధికారులూ చేసిన తనిఖీలలో ఆ తప్పులు గుర్తించలేదు. పైగా ఆ ప్రాంత ఫాక్టరీ అధికారి కంపెనీలను వెనకేసుకొస్తూ రియాక్టర్ లాటి కీలక పరికరాలపై ఎట్టి పరిస్థితులలోనూ శిక్షణ లేని కార్మికులను కంపెనీలు పెట్టవని పత్రికలకు సెలవిచ్చారు. ఈ ప్రమాదంపై విచారణ చేసిన మాకు ఆ కంపెనీలో జరుగుతున్న ఉత్పత్తిపై కనీస అవగాహన గల ఉద్యోగి కనపడలేదు. భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కు అనేది ప్రాథమిక హక్కు. పొట్టకూటి కోసం ప్రమాదకర రసాయన కంపెనీలలో కార్మికులూ, ఉద్యోగులూ ప్రాణాలు కోల్పోతున్నారు. సులభ వ్యాపార విధానాలు కార్మికుల జీవించే హక్కుని పణంగా పెడుతున్నాయి. దీనికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలూ, విద్యావంతులూ ప్రజలలో పర్యావరణ పరిరక్షణ, పనిలో భద్రతకు సంబంధించిన స్పృహని పెంచడానికి కృషి చెయ్యాలి.

## అమరావతికి రూ.15వేల కోట్లు..
### చంద్రబాబుతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధుల భేటీ



**అమరావతి,:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం రూ.15 వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రపంచ బ్యాంకు సహకారంతో ఆ నిధులను సమకూర్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణానికి నిధులు అందించే విషయమై చర్చించారు. అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు నిధులు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. ప్రాథమికంగా అమరావతిలో చేపట్టాల్సిన పనులు, దశలవారీగా నిధుల విడుదలపై సీఎంతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు చర్చలు జరిపారు. అమరావతి ప్రాజెక్టులో పనుల పురోగతి, క్షేత్ర స్థాయి పర్యటనలు, భూ సమీకరణ, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. రాజధాని పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టులు, విధాన నిర్ణయాలను ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించనున్నారు. సీఆర్డీఏ పరిధిలో క్షేత్ర స్థాయిలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు పర్యటించారు. ఈ నెల 27వ తేదీ వరకు ఏపీలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు పర్యటించనున్నారు.

## భారతదేశం, మలేషియా సంబంధాలు ఊపందుకున్నాయి




న్యూఢిల్లీ : భారత్, మలేషియా ఇరు దేశాల మధ్య సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం దిశగా పెంచుతామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మలేషియా ప్రధాని భారత్ పర్యటన కోసం ఢిల్లీకి చేరుకున్నారు. మంగళవారం భారత ప్రధాని మోడీ, మలేషియా ప్రధాని డాటో సేరి అన్వర్ బిన్ ఇబ్రహం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'నేను మూడోసారి ప్రధాని అయ్యాక మీకు స్వాగతం పలికే అవకాశం లభించినందుకు సంతోషిస్తున్నాను. భారతదేశం, మలేషియా ఒక దశాబ్దపు భాగస్వామ్యాన్ని పూర్తి చేసుకున్నాయి. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం మద్దతుతో ఇరు దేశాల భాగస్వామ్యంలో కొత్త శక్తి ఊపందుకుంటున్నది. గత ఐదేళ్లలో మలేషియా నుంచి భారత్‌కు పెట్టుబడులు 5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఈరోజు మేము మా భాగస్వామ్యాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి పెంచాలని నిర్ణయించుకున్నాము' అని ఆయన అన్నారు. 'మా సంబంధంలో మాకు మరింత సంభావ్యత ఉంది. ఫిన్‌టెక్, సెమీకండక్టర్, ఎఐ, క్వాంటమ్ వంటి కొత్త సాంకేతిక రంగాలలో మేము మా సహకారాన్ని పెంచుకోవాలి. భారత దేశం యొక్క యుపిఐ, మలేషియన్ పేనెట్‌లను లింక్ చేయడంపై మేము కృషి చేస్తాము' అని మోడీ అన్నారు.

## వారికి రుణాలివ్వండి.. బ్యాంకర్లతో ఉపముఖ్యమంత్రి..



హైదరాబాద్, : ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62% వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు.

## అమరావతి నిధుల విడుదలపై సీఎంతో
## ప్రపంచ బ్యాంక్, ఏడీబీ చర్చలు..!



సీఎం చంద్రబాబుతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణనికి నిధులు అందించే విషయమై చర్చలు జరిపారు. అయితే అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్ల నిధులు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం మాట ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక కేంద్ర ప్రకటన తర్వాత అమరావతిలో తొలిసారి పర్యటిస్తున్నారు ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు. ప్రాథమికంగా అమరావతిలో చేపట్టాల్సిన పనులు, దశలవారీగా నిధుల విడుదలపై సీఎంతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ చర్చలు జరిపారు. అమరావతి ప్రాజెక్టులో పనుల పురోగతి, క్షేత్ర స్థాయి పర్యటనలు, భూ సమీకరణ, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల అంశాలపై చర్చ జరిగింది. అలాగే రాజధాని పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టులు, విధాన నిర్ణయాలను ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులకు వివరించనున్నారు సీఎం చంద్రబాబు. సీఆర్డీఏ పరిధిలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు ఈ నెల 27వ తేదీ వరకు ఏపీలో పర్యటించనున్నారు.


# వివాహవైభోగం... పేదవాడితో పరిహాసం!



ముంబైలో అత్యంత సంపన్నుల ఇంట వేలాదికోట్ల ఖర్చుతో ఇటీవల జరిగిన వివాహ వేడుకలు అందరినీ అబ్బురపరిచాయి. రాజభోగాన్ని మించిన అట్టహాసాన్ని ప్రదర్శించిన వివాహమది. పత్రికలు ఈ ధనవైభోగాన్ని చిత్రిస్తూ వార్తలను గుప్పించాయి. కొందరు ఈ వివాహ విలాసాన్ని విమర్శించారు. కొన్ని పత్రికలు దానిని వికృతమైన వేడుక అని వ్యాఖ్యానించాయి. ఒక విధంగా ఈ ప్రదర్శన దేశంలోని పేదవాడిని పరిహసించింది. ఆ సందర్భంగా ప్రఖ్యాత ఉర్దూ కవి సాహిర్ లుధియాన్వి 'తాజ్‌మహల్' గురించి వ్యాఖ్యానించిన పంక్తులు గుర్తుకొచ్చాయి. "ఏక్ షెహన్షానే అపనే బేగంకె లియే తాజ్‌మల్ బనాకర్ గరీబోంకా మజాక్ ఉడాయా" (ఒక మహారాజు తన భార్యకై తాజ్‌మహల్ నిర్మించి పేదవాళ్లను పరిహసించాడు.) సాధారణంగా ఈ దేశంలో ఎవరైనా అప్పోసొప్పో చేసి తమ పిల్లల వివాహాలను వేడుకగానే చేయాలనుకుంటారు. సంపన్నుల గురించి చెప్పనక్కరలేదు. నయా సంపన్నులు (న్యూ రిచ్) మరీ ఎగబడి 'వల్గర్'గానే ఇలాంటి వివాహ తతంగాల్ని ప్రదర్శిస్తూ ఉంటారు. ఢిల్లీలో ఇలాంటి అత్యంత ఆడంబరంగా జరిగిన కొన్ని వివాహాలను చూసిన తర్వాత ఆనాటి అమెరికన్ రాయబారి చెస్టర్ బేల్స్ బాహాటంగానే ఇలా వ్యాఖ్యానించాడు. "ఇండియాలోని వివాహాల ఆడంబరాలను, దుబారా ఖర్చులను గమనిస్తే ఆశ్చర్యమేస్తున్నది. మా అమెరికాలోని కోటీశ్వరులు కూడా ఇంత ఆడంబరంగా, విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ పెళ్లిళ్లు చేయరు." ఈ దేశంలోని మతాలు-కులాల పరంగా జరిగే వివాహ వేడుకల్లో ధనికులు సహజంగానే ఆడంబరంగా, సామాజికంగా తమ ఔన్నత్యాన్ని చాటుకుంటారు. ఈ ఆనవాయితీ క్రమంగా మధ్యతరగతి కుటుంబాలకి కూడా పాకిపోయింది. పెళ్లి అనేది జీవితంలో ఒకసారి చేసుకుంటాం కాబట్టి వీలైనంత ఖర్చుపెట్టి ఆనందిస్తున్నామని సమర్థించుకుంటారు. కొన్ని కుటుంబాల వాళ్లు అప్పులపాలై నానా ఇబ్బందీ పడుతుంటారు. సామాజికంగా జరిగే వివాహాలన్నీ ఎలాంటి తంతు లేకుండా, నిరాడంబరంగా జరుపుకోవాలనే ఒకనాటి ఆదర్శం కనుమరుగైపోయింది. చివరికి గ్రామీణ స్థాయిలో కూడా అన్ని కులాలవాళ్లు ఆడంబరంగా వివాహాలు చేస్తున్నారు. మన సామాజిక వ్యవస్థలు క్రమంగా వినియోగదారుల అలవాట్లకు లోనై ఇలాంటి ఆడంబరాలను ప్రోత్సహిస్తున్నాయి. బాగా డబ్బున్నవాడే గొప్పవాడు అనే మానసికతను పెంచి పోషిస్తున్నాయి. మరీ ముఖ్యంగా హిందూ సమాజంలో కుల ఆచారాలు-పరంపర పేరిట జనన-మరణాలు, నామకరణాలు-నిశ్చితార్థాలు-వివాహాల కార్యక్రమాలకు విపరీతంగా ఖర్చుపెడుతున్నారు. ప్రస్తుతం మధ్యతరగతి యువతీ యువకుల్లో కొంత సంపాదన పెరిగి ఆడంబరాలకు ఎగబడుతున్నారు. వివాహానికి ముందు మెహందీ, సంగీత్ వేడుకలతో పాటు ప్రీ వెడ్డింగ్ ఫోటో షూట్ అనే క్రేజ్ విస్తరించింది. ఒకరిని చూసి ఒకరు ఈ క్రేజ్‌తో ఆడంబరంగా పెళ్లిళ్లు చేసుకుంటూ లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. 'వాడుకో-పారెయ్' అనే వస్తు వినిమయ సంస్కృతికి లోనవుతున్న మన భారతీయ సమాజం, ఈ రోజు ధనిక పెట్టుబడిదారుల అదుపాజ్ఞలలో ఊపిరి పీలుస్తున్నది. పౌరాణిక గాథలు, మతప్రవచనాలు వ్యక్తి స్వార్థాన్ని పెంచుతున్నాయే తప్ప మానవీయ సంబంధాలను పెంచడం లేదు. సాంప్రదాయాలు, తరతరాల మూఢాచారాలను అతి తెలివిగా శబ్దాడంబరంతో సమర్థిస్తున్న ప్రవచనకర్తలను పాదాభివందనాలు చేస్తూ గౌరవిస్తున్నారు. సామాజికంగా ధనస్వామ్యపు వికృత సంస్కృతిని, భూస్వామ్య ఫ్యూడల్ మానసికతను తిరస్కరిస్తే తప్ప మనమంతా ఆశించే కులరహిత-సెక్యులర్ మానవీయ వ్యవస్థ నిర్మాణం కాదు. అలా కాని పక్షంలో నైరాశ్యం మనలను ఇలా ప్రశ్నించవచ్చు. "లోకపు అంగడిలో ఏ విలువా లేని విప్రలంభ గీతం నుంచి నీ పేరు చెరిగిపోయిందా ఇక నీ పాదరేణువు నువ్వే, పురుగు నుంచి కూడా పరారయ్యే పరీక్షిత్తు నువ్వే, సుసంపన్న విపణివీథిలో దివాళాకోరు నువ్వే"



# పురుడు పోసుకుంటున్న అస్తిత్వ పోరాటం




ఓరుగల్లులో మళ్లీ అస్తిత్వ పోరాటం పురుడుపోసుకుంటోంది. అశాస్త్రీయంగా జరిగిన వరంగల్ పట్టణం విభజనపై పోరుగల్లులో సమాలోచనలు పోరాటం రూపం దాల్చుతున్నాయి. మేధావి వర్గంలో మొదలైన సంఘర్షణ సమాజ బహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు.. ఉద్యమం లేవనెత్తేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. చారిత్రక ఓరుగల్లు ట్రైసిటీని వరంగల్, హన్మకొండ జిల్లాలుగా విడగొట్టడాన్ని జనం ఇముడ్చుకోలేకపోతున్నారు. పరిపాలన సౌలభ్యానికి కొత్త జిల్లాల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తిస్తూనే.. అశాస్త్రీయంగా, అసంబద్ధంగా జరిగిన పునర్విభజనపై మొదట్నుంచి జనం నుంచి విమర్శలు వ్యక్తమవుతూనే వచ్చాయి. జిల్లాల పునర్విభజనకు ఖచ్చితమైన ప్రాతిపదికంటూ ఏదీ అవలభించకుండా.. తోచినట్లుగా ముక్కలు ముక్కలుగా చేసేశారు. అంతా రాజకీయ కోణమే రాజ్యమేలింది. నేతల రాజకీయ స్వార్థపూరిత సిఫార్సులతోనే విభజనలు జరిగిపోయాయి. భౌగోళిక స్వరూపాలు, ప్రజల అభిమతం, అభిప్రాయాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నది ముమ్మాటికి వాస్తవం. ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాలను ఇష్టారీతిన విభజించేశారు. వరంగల్ విషయంలో కేసీఆర్ చారిత్రక తప్పిదం చేశారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వరంగల్, హన్మకొండ పట్టణాలను ఒకే జిల్లాగా ఉంచాలంటూ ఓ ఉద్యమం పురుడు పోసుకుంటుండటం హర్షించదగ్గ విషయం.

### వరంగల్ విషయంలో దురుద్దేశమే..!

ఓరుగల్లు ప్రజలెవరు కోరుకోని వరంగల్, హన్మకొండ జిల్లాల విభజన ఎందుకు చేసినట్టు..? నిజంగానే పరిపాలన పరమైన సౌలభ్యం కోసమే అయితే హైదరాబాద్‌కు లేని ఇబ్బంది వరంగల్ పట్టణానికే ఎందుకు వచ్చింది..? ప్రజలు, విద్యావంతులు, మేధావుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా పని గట్టుకుని వరంగల్ పట్టణాన్ని రెండు జిల్లాలు ముక్కలు చేశారెందుకు..? ఎవరు అడగని డిమాండ్‌ను ఎందుకు అమలు చేసినట్టు..? ఇది రాజకీయ కుట్ర కాదా..? వరంగల్ అస్తిత్వాన్ని దెబ్బతీయడం కాదా..? వరంగల్‌ను ముక్కలు చేసి ఉద్యమాలను, ప్రశ్నించే గళాలను చిందర వందర చేసే దురుద్దేశం ఇందులో లేదా..? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పక్కర్లేదు అన్నట్లుగా నాటి సీఎం కేసీఆర్ మొండివైఖరితో ముందుకెళ్లారు.

### మళ్లీ హన్మకొండ, వరంగల్ ఏకీకరణ ఉద్యమం

మళ్లీ వరంగల్, హన్మకొండ పట్టణాలను ఒక్క జిల్లాగానే ఉంచాలనే డిమాండ్ పురుడు పోసుకుంటోంది. ప్రశ్నించడం, ఎదురించడం, దిక్కరించడం ఓరుగల్లు జనంలో ఇమిడి ఉన్న స్వభావం. ప్రశ్నించడం, పోరాటం అన్నది ఓరుగల్లు జనాల్లో ఉండే దృక్పథం. వందల ఏళ్ల నాటి నుంచి నిరూపితమవుతూ వస్తున్న నిజం. కాకతీయులను ఎదురించిన సమ్మక్క సారలమ్మలు మొదలు.. తెలంగాణ ఉద్యమంలో నమస్తేకు బదులుగా జై తెలంగాణ అంటూ పలకరించుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రకటించుకుంటూ ముందుకు సాగారు ఇక్కడి జనాలు. తెలంగాణ రాష్ట్ర కల సాధనకు ఎంతో మంది గొప్ప నాయకులను, మేధావులను ఈ నేల తయారు చేసింది. అనేక మంది కవులు, కళాకారులు, రచయితలు,మేధావులు తమ శ్రమను ధారపోసి ఉద్యమాన్ని నిలబెట్టారు. ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా, నిర్మాణాత్మకమైన పోరు సడిపిలే కృషి చేశారు. ఉద్యమ నాయకుడి నుంచి ప్రభుత్వాధినేతగా, ఫక్తు రాజకీయ పార్టీ నేతగా రూపాంతరం చెందిన కేసీఆర్‌కు బహుశా వరంగల్‌తో ప్రమాదం పొంచి ఉంటుందని భావించి ఉండవచ్చున్న అభిప్రాయం జనాల్లో ఉంది. అందుకే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలుగా, తర్వాత వరంగల్, హన్మకొండ జిల్లాలుగా ట్రైసిటీని విడగొట్టేశారన్న వాదన స్పష్టంగా వినిపిస్తోంది. వరంగల్ విషయంలో కేసీఆర్ చారిత్రక తప్పిదం చేశారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వరంగల్, హన్మకొండ పట్టణాలను ఒకే జిల్లాగా ఉంచాలంటూ ఓ ఉద్యమం పురుడు పోసుకుంటుండటం హర్షించదగ్గ విషయం.

# అంబేద్కర్‌ని అందరమూ మర్చిపోయాం!



బాబా సాహెబ్ అంబేద్కర్ అంతిమ లక్ష్యం కుల నిర్మూలనే.. కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు, ప్రత్యేక హక్కులు కల్పించడం కానే కాదు! పూలే శిష్యుడిగా ఆయన నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు.. అవి మెట్ల లాంటివి మాత్రమే!! ఈ మాట నేడు దేశభక్త పౌరులందరూ గొంతెత్తి నినదించాల్సిన సమయం ఆసన్నమైనది. రిజర్వేషన్లు కొనసాగించాలా వద్దా అనే గొడవలో.. రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలా వద్దా అనే రగడలో.. సామాజిక విప్లవ మూర్తి అంబేద్కర్‌ని మనం పూర్తిగా మర్చిపోయాము. ఆ భారతరత్నం ఆవేదన ఏమిటో నేటి భారత జాతి పూర్తిగా మర్చిపోయిన దుస్థితి నేడు నెలకొన్నది! అంబేద్కర్ మహనీయుడి త్యాగమయ పోరాటాల ఫలితంగా దక్కిన ప్రయోజనాలను పోటీపడి చేజిక్కించుకోవడం పైనున్న ఆసక్తి, ఆయన అందించిన తాత్విక సైతాంతిక వారసత్వాన్ని నిలబెట్టాలనే విషయంలో లేకపోవడం.. నేటి కాలపు విషాదం! సాటి సోదరులని వంచించి, శ్రమ దోపిడి చేయడం కోసమే.. స్వార్థపర శక్తులు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను కృత్రిమంగా సృష్టించారని తన పరిశోధనలో నిగ్గు తేల్చిన అంబేద్కర్.. కుల నిర్మూలనే ఈ దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలకు పరిష్కారమని 1936 నాటికే నిర్ధారణకు వచ్చారు. ఆ దిశలో ఒక కార్యాచరణ ప్రణాళికగా.. ఆ యేడాదే "అన్నిహిలేషన్ ఆఫ్ క్యాస్ట్" పుస్తకాన్ని రాశాడాయన. కుల రహిత సమాజ నిర్మాణం జరగాలంటే.. కుల వివక్ష సృష్టించిన అసమానతల అవశేషాలు కూడా రూపుమాపాల్సిందేనని ఆయన గుర్తించాడు. "నేటి నుంచి కులం రద్దు!" అంటూ ఒక ఫర్మానా జారీ చేస్తే సరిపోదని.. గతకాలపు వివక్ష సృష్టించిన అంతరాలను సరిదిద్దడానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సంకల్పించాడు ఆయన. 1902లో ఛత్రపతి సాహు మహారాజ్ తన రాజ్యంలో అమలుపరిచిన రిజర్వేషన్ల వ్యవస్థ అప్పటికే ఒక దారిదీపంగా నిలబడి ఉన్నది. ఆ విధానానికే కొంత మెరుగులు దిద్ది అంబేద్కర్ రాజ్యాంగబద్ధత కల్పించాడు. నిమ్న వర్గానికి చెందిన అంబేద్కర్.. తన వర్గ ప్రయోజనాల కోసం ఆ ప్రతిపాదన పెట్టడం లేదని, అందులోని నవభారత నిర్మాణ ప్రాతిపదికను గుర్తించిన మిగతా రాజ్యాంగ సభ సభ్యులు సైతం సమ్మతించిన కారణంగానే రిజర్వేషన్ పాలసీ అమల్లోకి వచ్చింది. రిజర్వేషన్ల అండతో గత వివక్ష అవశేషాలను తొలగించి, సమాన అవకాశాల వ్యవస్థను సృష్టించి.. క్రమక్రమంగా కుల రహిత సమాజం వైపు దేశాన్ని నడిపించాలనేదే నాటి మహనీయుల సదాశయం!

ఉమ్మడి వివక్ష హొమోజినిటీ కాదా?

బ్రిటిష్ పాలకులు 1919లో నియమించిన సౌత్బోరో కమిటీ.. అంటరానితనం ఎదుర్కొంటున్న వర్గాల వారిని "డిప్రెస్డ్ క్లాసెస్" అంటూ వ్యవహరించింది. భారత ప్రభుత్వ చట్టం, 1935.. " షెడ్యూల్డ్ క్యాస్ట్స్" అనే కొత్త పదాన్ని వారికి ఆపాదించింది. 1936లో భారత ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల ఆర్డర్ రూపొందించబడింది. మొదటిసారిగా ఏయే ప్రాంతాలలోని ఏయే కులాలు షెడ్యూల్డు కులాలుగా పరిగణించబడతాయో స్పష్టీకరించారు. స్వతంత్ర భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 లోని షెడ్యూల్డ్ కులాల ఆర్డర్ 1950కి ఇది మాతృక అని చెప్పుకోవచ్చు. ఈ చరిత్ర ఏమి చెబుతున్నది? అందరూ కలిసి ఎదుర్కొన్న వివక్ష, తరతరాలుగా అందరి ఒంటిపై పుట్టుమచ్చలాగా మనువాదులచే రాయబడిన అంటరానితనం ఒకటే అయినప్పుడు.. ఆ షెడ్యూల్ హొమోజెనస్ కాదని ఎవరైనా ఎలా అనగలరు?

ఎక్కడికి చేరుకున్నాం మనం?

వర్గీకరణ ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడు .. వర్గీకరణ తీర్పు తదుపరి, ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసిన తర్వాత మాట్లాడుతూ.. సామాజిక అసమానతలు అగ్రకులాలు దళితుల మధ్యనే కాదు, వివిధ దళిత కులాల మధ్యన సైతం ఉన్నాయంటూ.. మనువాదులు నిత్యం పలికే మాటలను తన నోట ప్రకటించేశాడు. వర్గీకరణకు సమ్మతి తెలిపిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సైతం వివిధ దళిత కులాల మధ్యన సామాజిక అసమానతలు ఉన్నాయని ఎక్కడా చెప్పలేదు. దళిత కులాలు సమాన స్థాయిలో లేవు కాబట్టి వర్గీకరణను అనుమతించవచ్చునని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తేల్చి చెప్పగా.. ఆయా దళిత కులాల ప్రజలు ఎదుర్కొన్న వివక్షలో హెచ్చుతగ్గులు ఉన్నాయి కాబట్టి వర్గీకరణ చేయవచ్చునని జస్టిస్ గవాయి అనుమతినిచ్చాడు. ఆర్థిక ప్రయోజనాలను అందించే ఏర్పాటులో భాగంగా వరుస క్రమం ఏర్పాటు చేసినంత మాత్రాన.. సమస్త పంచమ జాతి ఎదుర్కొన్న వంచన ఒకటి కాకుండా పోతుందా? బాధ ఒకటే అయినపుడు బాధితులు ఒకే వర్గం కాదని ఎలా అనగలం?

రిజర్వేషన్ల వ్యవస్థనే కబళిస్తుంటే...!

వర్గీకరణ ఉన్నా లేకపోయినా దళిత ఐక్యత ముఖ్యమనే సోయి.. రిజర్వేషన్ల వ్యవస్థనే కబళించాలని చూస్తున్న మనువాదుల కుట్రలను ఐక్యంగా ఎదిరించాలనే కనీసపు బహుజన అవగాహన.. నేడు కొందరిలో లోపించడం బాధాకరం. దళితుల్లోనూ, బీసీ వర్గాల్లోనూ తరతమ భేదాల పాపం.. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను సృష్టించిన మనువాదులదేనన్న సత్యం వీరికి తెలియదా? ప్రపంచంలో ఎక్కడా లేని కులదొంతరల నిచ్చెన మెట్లను ఇక్కడ సృష్టించి, పై మెట్టు పైన తనను తాను ప్రతిష్టింపజేసుకుని.. దాని కింద ఒకరు, ఆ కింద మరొకరు అనే నికృష్టపు వ్యవస్థ.. ఈ దేశంలో వేల యేళ్లుగా సాగినందునే పీడితుల మధ్య సైతం తారతమ్యాలు ఏర్పడ్డాయన్నదే మనందరమూ గుర్తించాల్సిన అసలు సత్యం. మాదిగ వర్గానికి చెందిన తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉమ్మడి కోటాతో కాస్త నష్టపోతే.. అదే మాదిగ వర్గానికి చెందిన ఉత్తర భారతపు చమార్లు ఉమ్మడి కోటాతో కొంత లబ్ధి పొందారన్నది కూడా సత్యమే కదా? అందుకే అక్కడి చమార్లు నేడు వర్గీకరణ వద్దంటున్నారు. ఇగ ఈ కొట్లాటకు అర్థమున్నదా? అంబేద్కర్ మహనీయుడి త్యాగమయ పోరాటాల ఫలితంగా దక్కిన ప్రయోజనాలను పోటీపడి చేజిక్కించుకోవడం పైనున్న ఆసక్తి, ఆయన అందించిన తాత్విక సైతాంతిక వారసత్వాన్ని నిలబెట్టాలనే విషయంలో లేకపోవడం.. నేటి కాలపు విషాదం!